3rd ANNIVERSARY CELEBRATIONS

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI,

ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి

శనివారం 21 డిసెంబర్, 2024

సంపుటి : 03 / సంచిక : 324/ పేజీలు : 8 / వెల : రూ.5/-



హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్..




3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు





హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 21 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 324/ పేజీలు : 8 / వెల : రూ.5/-


### ఫార్ములా-ఈ కార్‌పై ఎప్పుడైనా...ఎక్కడైనా...

# చర్చకు సిద్ధం: సీఎం రేవంత్‌రెడ్డి

- ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌పై సభలో చర్చించాలని కేటీఆర్ ఇంతకాలం ఎందుకు అడగలేదు
- ఈ కార్ రేస్ ప్రతినిధులు వచ్చి నన్ను కలిశారు...రూ.600 కోట్లు పెండింగ్ నిధులు రావాల్సి ఉంది..
- ఇవ్వమని అడిగారు...మీరు ఊ.. అంటే మరోసారి రేసింగ్ నిర్వహిస్తా...
- ఎఫ్ఈవో ప్రతినిధులు వచ్చి కలిసిన తర్వాతే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది



- హెచ్ఎండీఏ ఖాతాలోని రూ.కోట్ల నిధులు లండన్‌లోని కంపెనీకి నేరుగా ఎలా వెళ్తాయి?
- నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం రూ.600 కోట్ల విలువైనది
- మిగతా డబ్బు కోసం వాళ్లు వచ్చినప్పుడే ఈ విషయం నా దృష్టికి వచ్చింది
- ఓఆర్ఆర్ అమ్మినా.. హెచ్ఎండీఏ నిధులు కాజేసినా.. అడగవద్దన్నట్లు మాట్లాడుతున్నారు
- నేను జాగ్రత్త పడటం వల్ల రూ.450 కోట్లు మిగిలాయి..
- ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై ఏసీబీ విచారణ జరుగుతోంది
- అవసరమైతే భారాస కార్యాలయానికి వెళ్లి అయినా చర్చిస్తాం. రూ.55 కోట్లు చిన్న విషయం కాదు

2లో

**హైదరాబాద్:** ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌పై సభలో చర్చించాలని కేటీఆర్ ఇంతకాలం ఎందుకు అడగలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. "ఈ కార్ రేస్ ప్రతినిధులు వచ్చి నన్ను కలిశారు. రూ.600 కోట్లు పెండింగ్ నిధులు రావాల్సి ఉంది.. ఇవ్వమని అడిగారు. మీరు ఊ.. అంటే మరో సారి రేసింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఎఫ్ఈవో ప్రతినిధులు వచ్చి కలిసిన తర్వాతే ఈ వ్యవహారం

### ధాన్యం సేకరణలో ఎక్కడా...

# తప్పు జరగడానికి వీల్లేదు..!!

**గంగూరు రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన**
**తేమశాతం నిర్ధరణ చేసే మిషన్ పనితనంపై ఆరా తీసిన ముఖ్యమంత్రి**

ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు.

- ఐవీఆర్ఎస్ ద్వారా రైతుల నుంచి తానే అభిప్రాయాలు సేకరిస్తా..
- అధికారుల నుంచి తనకు కావాల్సింది డాక్యుమెంటేషన్ కాదు..
- రైతులకు సేవ చేసే విషయంలో ఇంప్రూవ్‌మెంట్ కనిపించాలి
- ఎక్కడ తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయి
- తేమ శాతం, ఇతరత్రా అంశాల్లో కచ్చితత్వం ఉండాలి
- రైతులకు ఐవీఆర్ఎస్‌పై స్వయంగా అవగాహన కల్పించారు..
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2

**పెనమలూరు:** ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. గంగూరు, ఈడ్పుగల్లు గ్రామాలకు వెళ్లారు. గంగూరు రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. తేమశాతం నిర్ధరణ చేసే మిషన్ పనితనంపై ఆరా తీశారు. సిబ్బంది, రైతులు, అధికారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఐవీఆర్ఎస్ ద్వారా రైతుల నుంచి తానే అభిప్రాయాలు





# కొండపై పాలిటిక్స్‌కి నో..!

**తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలపై టీటీడీ సీరియస్**

- టీటీడీ తిరుమల వెంకన్న క్షేత్రంలో పాలిటిక్స్‌కు చోటు లేదు
- కొండపై ఎవరు రాజకీయంగా వ్యాఖ్యలు చేసిన టీటీడీ సహించేది లేదు
- తిరుమల పవిత్ర క్షేత్రం, ఇది రాజకీయ వేదిక కాదు
- తిరుమల పవిత్రతను కాపాడే విషయంలో వెనుకడుగు వేయకూడదనే..
- తొలి పాలక మండలి సమావేశంలోనే నిర్ణయం తీసుకున్నాం
- టీటీడీ బోర్డులో ఎజెండాగా ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకున్నాం
- తిరుమల కొండపై రాజకీయ వ్యాఖ్యలు చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించం
- చైర్మన్ బీఆర్ నాయుడు



టీటీడీ తిరుమల వెంకన్న క్షేత్రంలో పాలిటిక్స్‌కు చోటు లేదంటుంది. రాజకీయ నాయకులు తిరుపతి వచ్చి ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించబోమని టీటీడీ గట్టి వార్నింగ్ ఇచ్చింది. తిరుమల ప్రశాంతతను దెబ్బతీసేలా కొండపై ఎవరు రాజకీయంగా వ్యాఖ్యలు చేసిన సహించేది లేదని టీటీడీ ముక్తకంఠతో చెబుతుంది. ..2వ పేజీలో



## ఏపీకి వాయుగుండం

# ముప్పు..!!

**ఇక నాన్‌స్టాప్ వర్షాలే.. వర్షాలే..**

ఈ అల్పపీడనం రాబోయే 12 గంటల్లో దాదాపు ఉత్తరం వైపు కదులుతూ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా కేంద్రీకృతమయ్యే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.. ఈ మేరకు శుక్రవారం రాబోవు మూడు రోజుల వాతావరణ పరిస్థితులపై ప్రకటన విడుదల చేసింది..

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేసింది.. పశ్చిమ మధ్య, దానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో బాగా గుర్తించబడిన అల్పపీడన ప్రాంతం ఈరోజు డిసెంబర్ 20, 2024 ఉదయం 08.30 గంటలకు అదే ప్రాంతంలో కొనసాగుతోంది.. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఈ అల్పపీడనం రాబోయే 12 గంటల్లో దాదాపు ..2వ పేజీలో

### అమరావతిని ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు..

# సహకరిస్తాం..!!




**ప్రపంచ బ్యాంకు బోర్డు సమావేశంలో అమరావతికి 800 మిలియన్ డాలర్ల రుణం ఇచ్చేందుకు ఆమోదం**

**ఏపీ రాజధానికి ఇప్పటికే 788 మిలియన్ డాలర్ల రుణాన్ని ఏడీబీ మంజూరు చేసింది**
**అమరావతి నిర్మాణానికి నిధులు ఇస్తామని గతంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటన చేసింది**

- ప్రపంచ బ్యాంకు, ఏడీబీల ద్వారా నిధులు సమకూరుస్తామని చెప్పింది
- ఈ 2 సంస్థల ద్వారా 1588 మిలియన్ డాలర్ల నిధులు సమకూర్చుతాం
- అమరావతి సమగ్ర, స్థిర అభివృద్ధికి మద్దతిస్తున్నట్లు ప్రకటించిన ఏడీబీ, ప్రపంచ బ్యాంకు
- అమరావతికి ప్రపంచ నైపుణ్యం తీసుకొస్తున్నాం..
- వచ్చే దశాబ్దంలోపు అమరావతిలో జనాభా అనేక రెట్లు పెరుగుతుంది
- 2050 నాటికి 35 లక్షల మందికి వసతి కల్పించేలా ప్రణాళిక వేస్తున్నాం
- అమరావతిలో 22 శాతం సరసమైన గృహాల కోసం రిజర్వ్ చేశాం
- వచ్చే ఐదేళ్లలో 50వేల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉంది
- కీలక మౌలిక సదుపాయాల నిర్మాణానికి అంతర్జాతీయ పరిజ్ఞానం అందిస్తాం
- స్మార్ట్, గ్రీన్ టెక్నాలజీ, డిజైన్ విధానాలను తీసుకొస్తాం..
- కేంద్రం కోరినట్టు సుమారు రూ.6,800 కోట్ల రుణం ఇస్తాం
- 6 ఏళ్ల గ్రేస్ పీరియడ్‌తో సహా 29 ఏళ్ల మెచ్యూరిటీతో రుణ సాయం
- జపాన్ కరెన్సీలో రుణం పొందాలని ప్రభుత్వం నిర్ణయించింది : ప్రపంచ బ్యాంకు

2లో



**దిల్లీ:** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ఆమోదం తెలిపింది. గురువారం జరిగిన ప్రపంచ బ్యాంకు బోర్డు సమావేశంలో అమరావతికి 800 మిలియన్ డాలర్ల రుణం ఇచ్చేందుకు ఆమోదం లభించింది. ఏపీ రాజధానికి ఇప్పటికే 788 మిలియన్ డాలర్ల రుణాన్ని ఏడీబీ మంజూరు చేసింది. అమరావతి నిర్మాణానికి నిధులు ఇస్తామని గతంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటన చేసింది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల ద్వారా నిధులు సమకూరుస్తామని చెప్పింది. ఈ 2 సంస్థల ద్వారా 1588 మిలియన్ డాలర్ల నిధులు సమకూర్చుతామని పేర్కొంది. ఈ నేపథ్యంలో రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ఆమోదం తెలిపింది. అమరావతి సమగ్ర, స్థిర అభివృద్ధికి మద్దతిస్తున్నట్టు ఏడీబీ, ప్రపంచ బ్యాంకు ప్రకటించాయి. అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఆమోదించినట్టు ప్రపంచ బ్యాంకు ప్రకటన విడుదల చేసింది. "దేశంలో 2050 నాటికి పట్టణ జనాభా 95 కోట్లకు చేరుతుంది. పట్టణీకరణకు అమరావతి అద్భుత

# అమరావతిని ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు సహకరిస్తాం..!!

**(మొదటిపేజి తరువాయి)** నమూనా. అమరావతికి ప్రపంచ నైపుణ్యం తీసుకొస్తున్నాం. ప్రస్తుతం ఇక్కడ సుమారు లక్ష మంది నివసిస్తున్నారు. వచ్చే దశాబ్దంలోపు అమరావతిలో జనాభా అనేక రెట్లు పెరుగుతుంది. 2050 నాటికి 35 లక్షల మందికి వసతి కల్పించేలా ప్రణాళిక వేస్తున్నాం. 217 చ.కి.మీ విస్తీర్ణంలో ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసింది. ప్రాజెక్టు భాగస్వాములతో విస్తృత ప్రయత్నాలు చేస్తాం. అమరావతిలో 22 శాతం సరసమైన గృహాల కోసం రిజర్వ్ చేశాం. వచ్చే ఐదేళ్లలో 50వేల ఉద్యోగాలు సృష్టించే అవకా




శం ఉంది. కీలక మౌలిక సదుపాయాల నిర్మాణానికి అంతర్జాతీయ పరిజ్ఞానం అందిస్తాం. స్మార్ట్, గ్రీన్ టెక్నాలజీ, డిజైన్ విధానాలను తీసుకొస్తాం. విపత్తు నిర్వహణ సామర్థ్యం పెంపొందించడంలో సహాయపడతాం. అమరావతిని ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు సహకరిస్తాం. కేంద్రం కోరినట్టు సుమారు రూ.6,800 కోట్ల రుణం ఇస్తాం. 6 ఏళ్ల గ్రేస్ పిరియడ్‌తో సహా 29 ఏళ్ల మెచ్యూరిటీతో రుణ సాయం. జపాన్ కరెన్సీలో రుణం పొందాలని ప్రభుత్వం నిర్ణయించింది" అని ప్రపంచ బ్యాంకు ఓ ప్రకటనలో తెలిపింది.

## ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదు

**(మొదటిపేజి తరువాయి)** సేకరిస్తానని చెప్పారు. అధికారుల నుంచి తనకు కావాల్సింది డాక్యుమెంటేషన్ కాదని పేర్కొన్నారు. రైతులకు సేవ చేసే విషయంలో ఇంప్రూవ్‌మెంట్ కనిపించాలని చెప్పారు. ఎక్కడ తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. తేమ శాతం, ఇతరత్రా అంశాల్లో కచ్చితత్వం ఉండాలని ఆదేశించారు. రైతులకు ఐవీఆర్ఎస్‌పై స్వయంగా అవగాహన కల్పించారు.. దాని ద్వారా ఫీడ్‌బ్యాక్ పంపాలని సూచించారు.

### ఫార్ములా-ఈ కార్‌పై ఎప్పుడైనా? ఎక్కడైనా
## చర్చకు సిద్ధం: సీఎం రేవంత్‌రెడ్డి

**(మొదటిపేజి తరువాయి)** వెలుగులోకి వచ్చింది. హెచ్ఎండీఏ ఖాతాలోని రూ.కోట్ల నిధులు లండన్‌లోని కంపెనీకి నేరుగా ఎలా వెళ్తాయి? నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం రూ.600 కోట్ల విలువైనది. మిగతా డబ్బు కోసం వాళ్లు వచ్చినప్పుడే ఈ విషయం నా దృష్టికి వచ్చింది. ఓఆర్ఆర్ అమ్మినా.. హెచ్ఎండీఏ నిధులు కాజేసినా.. అడగవద్దన్నట్లు మాట్లాడుతున్నారు. నేను జాగ్రత్త పడటం వల్ల రూ.450 కోట్లు మిగిలాయి. ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై ఏసీబీ విచారణ జరుగుతోంది.. హైకోర్టులో కేటీఆర్ వేసిన పిటిషన్‌పై విచారణ జరుగుతోంది కాబట్టి ఎక్కువ వివరాలు వెల్లడించలేను. న్యాయపరంగా చిక్కులు లేకపోతే ఈ వ్యవహారంపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధం. అవసరమైతే భారాస కార్యాలయానికి వెళ్లి అయినా చర్చిస్తాం. రూ.55 కోట్లు చిన్న విషయం కాదు" అని సీఎం అన్నారు.

## ఏపీకి వాయుగుండం ముప్పు..!

**(మొదటిపేజి తరువాయి)** ఉత్తరం వైపు కదులుతూ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా కేంద్రీకృతమయ్యే అవకాశం ఉంది. ఆ తరువాత, ఇది ఉత్తర-ఈశాన్య దిశగా కదిలే అవకాశం ఉంది. తదుపరి 24 గంటల్లో వాయుగుండం మరింత తీవ్రతతో




కొనసాగనుందని వాతావరణ శాఖ వెల్లడించింది.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.. వీటి ఫలితంగా ఏపీ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఎలా ఉండనున్నాయో అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటన విడుదల చేసింది..

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :-** శుక్రవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కిలోమీటర్లు గరిష్టముగా 60 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశం ఉంది.. శనివారం, ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ :-** శుక్రవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. శనివారం, ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది.

**రాయలసీమ-** శుక్రవారం, శనివారం, ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది.

### 18 యేళ్ల తర్వాత.. జైలు నుంచి విడుదలైన
## పరిటాల రవి హత్య కేసు నిందితులు

**18 యేళ్ల క్రితం టీడీపీ నేత పరిటాల రవి హత్య కేసు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. నాటి కేసులో నిందితులుగా తేలిన వారికి కోర్టు జైలు శిక్ష విధించగా.. వారంతా కడప సెంట్రల్ జైలులో నాటి నుంచి శిక్ష అనుభవిస్తున్నారు. అయితే వారిలో ఐదుగురు నిందితులు శుక్రవారం (డిసెంబర్ 20) జైలు నుంచి విడుదలయ్యారు..**

**అమరావతి :** మాజీ మంత్రి, టీడీపీ దివంగత నేత పరిటాల రవి హత్యకేసులో నిందితులు శుక్రవారం (డిసెంబర్ 20) జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో నిందితులకు శిక్ష




పడగా.. 18 ఏళ్లుగా కడప సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. నిందితులు ఇటీవల హైకోర్టులో బెయిల్ పిటిషన్ పెట్టుకోగా.. దీనిని విచారించిన హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఈ కేసులో నిందితులైన A3 పండు నారాయణ రెడ్డి, A4 రేఖమయ్య, A5 రంగనాయకులు, A6 వడ్డే కొండ, A8 ఓబిరెడ్డి జైలు నుంచి విడుదలయ్యారు. వీరంతా ప్రతి సోమవారం సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రూ.25వేల రెండు పూచీకత్తులు ఇవ్వాలని, జైలు నుంచి విడుదలయ్యాక సత్ప్రవర్తన సరిగా లేకపోతే వచ్చే ఫిర్యాదు మేరకు బెయిల్ రద్దు చేస్తామని కోర్టు హెచ్చరించింది. కాగా పరిటాల రవి 2005 జనవరి 24వ తేదీన ప్రత్యర్థుల చేతిలో దారుణంగా హత్యకు గురైన సంగతి తెలిసిందే. నంతపురం జిల్లా పెనుగొండ పార్టీ కార్యాలయం నుంచి బయటకు వస్తుండగా అతడిపై దాడిచేసి హత్య చేశారు. ఈ ఘటనలో రవి తలపై బుల్లెట్ తగలడంతో ఆయన అక్కడికక్కడే మరణించారు. రవితోపాటు ఆయన గన్‌మెన్, అనుచరులు కూడా మృతి చెందారు. పరిటాల రవి మరణాంతరం ఆయన సతీమణి పరిటీల సునీత రాజకీయాల్లో వచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా కూడా పనిచేశారు. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో రాప్తాడు ఎమ్మెల్యేగా గెలిచారు కూడా. ఈ కేసులో18 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించిన నిందితులను ముందస్తు విడుదల కోసం దరఖాస్తు చేసుకోవాలని పిటిషనర్లకు హైకోర్టు సూచించడంతో నిబంధనల మేరకు హైకోర్టు నేడు ఐదుగురు నిందితులను జైలు నుంచి విడుదల చేసింది.

## మకరద్వారం వద్ద పైకెక్కి రాహుల్ ఎంపీలను తోసేశారు: భాజపా

**దిల్లీ:** పార్లమెంట్ ప్రాంగణంలో ఎంపీలు గాయపడిన ఘటనపై భాజపా మరోసారి విమర్శలు చేసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మకరద్వారం వద్ద పైకెక్కి.. ఎంపీలను తోసేశారని కమలం పార్టీ ఎంపీ నిశికాంత్ దూబే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడారు. "గేట్‌పైకెక్కి తన పక్కన ఉన్న ప్రతాప్ సింగ్ సారంగి, సంతోష్ పాండేని రాహుల్ తోసేశారు. ముకేశ్ రాజ్‌పుత్‌తో పాటు అక్కడ నిలబడి ఉన్న వారిని నెట్టేశారు. మొదటిసారి ఇలాంటి ప్రవర్తన చూశాను. ఇలాంటి ఒక పరిస్థితి తర్వాత వారిలో ఎలాంటి పశ్చాత్తాపం లేదు. దీనిని మేం ఖండిస్తున్నాం" అని దూబే ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో నిన్న గందరగోళ వాతావరణం నెలకొంది. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం ఎంపీలు కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. రాహుల్ తోయడం వల్లే వారు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది.

## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్..

**అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర మంత్రి కీలక ప్రకటన!**

**హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ 2012లో 72 కి.మీ. దూరం..మూడు కారిడార్లుగా మెట్రో మార్గ్‌ను మార్క్ చేశారు. నిత్యం లక్షలాది మంది ప్రమాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేరవేస్తోంది హైదరాబాద్ మెట్రో. ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి, ఎక్కువ దూరం, తక్కువ సమయంలో చేరుకోవడానికి అనుకూలంగా ఉండటంతో మెట్రోకు డిమాండ్ పెరిగింది. ప్రయాణికుల రద్దీ అంతకంతకు పెరుగుతూ వచ్చింది.**

హైదరాబాద్ మెట్రో రైలు కొద్దికాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. ట్రాఫిక్, కాలుష్య రహితమైన ప్రయాణాన్ని అందిస్తూ విభిన్నవర్గాలకు చేరువైంది. ప్రయాణికులకు మెరుగైన




రవాణా అందిస్తూ రికార్డులు క్రియేట్ చేస్తోంది. నిత్యం 5 లక్షల మందికి పైగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తోంది హైదరాబాద్ మెట్రో. ఏడేళ్లు పూర్తి చేసుకున్న హైదరాబాద్ మెట్రో ఎన్నో మైలురాళ్లను క్రియేట్ చేసింది. ఏడేళ్ల క్రితం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో రైలులో ఇప్పటివరకు 63 కోట్ల మందికి పైగా ప్రయాణం చేశారు. సగటున ప్రతిరోజు 4.75 లక్షల మంది మెట్రో ప్రయాణం చేస్తుండగా.. గరిష్టంగా 5.63 లక్షల మంది ప్రయాణికులుగా జర్నీ చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మెట్రో ప్రాజెక్టుల్లో ఢిల్లీ మెట్రో ప్రథమ స్థానంలో ఉంటే.. హైదరాబాద్ మెట్రో మూడోస్థానంలో కొనసాగుతోంది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంలో మెట్రో రైళ్లు బ్యాక్ బోన్‌గా ఉంటున్నాయి. ప్రారంభంలో మెట్రో ప్రయాణాలపై అంతగా ఆసక్తి చూపని నగరవాసులు.. ఆ తర్వాత మెల్ల మెల్లగా మెట్రో ప్రయాణం వైపు మ్నొగ్గు చూపారు. ప్రస్తుతం ఎల్బీనగర్-మియాపూర్, నాగోల్-రాయదుర్గం, జేబీఎస్-ఎంజీబీఎస్ మూడు కారిడార్లలో సేవలందిస్తోంది హైదరాబాద్ మెట్రో. ప్రస్తుతం మూడు కారిడార్లలోనూ ప్రయాణికుల రద్దీ ఎక్కువగానే ఉంటోంది. హైదరాబాద్ మహానగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తూ, వేగంగా ప్రయాణించేందుకు ఎక్కువ శాతం మెట్రోను ఆశ్రయిస్తున్నారు. వీరితోడు ఉద్యోగులు, విద్యార్థులు సైతం ప్రయాణాలకు ఇష్టపడుతున్నారు. దీంతో మెట్రో రైలులో సైతం విపరీతమైన రద్దీ ఏర్పడుతోంది. బిజినెస్ వేళల్లో కనీసం కాలు నిలపలేని పరిస్థితి. ప్రస్తుతం ట్రైన్లలో కూర్చుని ప్రయాణాలు చేసేందుకు ఏమాత్రం అవకాశం దొరకడం లేదు. ఈ క్రమంలోనే మెట్రో కంపార్ట్‌మెంట్ల సంఖ్య పెంచాలని ప్రయాణికులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మెట్రో ప్రయాణికుల రద్దీపై రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో రైల్ 3 కోచ్‌లతో నడుస్తోంది. కావున రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయాలన్న అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మెట్రోను 3 కోచ్‌లతో నడిపేందుకు డిజైన్ చేసినట్లు తెలిపిన మంత్రి.. దాన్ని 6 కోచ్‌లుగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్నామన్నారు. త్వరలోనే ఆరు కోచ్‌లుగా అప్‌గ్రేడ్ చేసేందుకు మెట్రో అధికారులు, ఎల్ అండ్ టీ యాజమన్యంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. కోచ్‌ల పెరిగితే, హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని, కూర్చొని ప్రయాణించే వీలు కలుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఇక మెట్రో సెకండ్ ఫేజ్‌కు కూడా రేవంత్ సర్కార్ సిద్దమవుతున్న సంగతి తెలిసిందే! రెండో దశలో చేపట్టబోయే పనులపై డీపీఆర్ రెడీ అయింది. శంషాబాద్ విమానాశ్రయం వరకు నిర్మించేందుకు ప్రతిపాదించిన మెట్రో మార్గం.. పలు ప్రత్యేకతల సమాహారంగా ఉండబోతోంది. ఎయిర్‌పోర్ట్ కారిడార్‌లో అండర్ గ్రౌండ్ మార్గం నిర్మించేలా ప్రణాళిక రెడీ చేశారు. నాగోల్-ఎయిర్‌పోర్ట్, రాయదుర్గ్-కోకాపేట్, ఎంజీబీఎస్-చంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్‌చెరు, ఎల్‌బీనగర్-హయత్‌నగర్, మియాపూర్ - పటాన్‌చెరు వరకు అవకాశం ఉన్న చోట డబుల్ డెక్కర్ నిర్మిస్తారు. రెండో దశలో ప్రతి కిలో మీటరుకు రూ.318 కోట్లు ఖర్చు అవుతుంది.

## కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట..

**10 రోజుల వరకు అరెస్ట్ చేయొద్దన్న హైకోర్టు**

**ఫార్ములా-E కేసుపై ACB అడుగులు వేస్తున్నవేళ, కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. క్వాష్ పిటిషన్‌కు అనుమతి లేదని ఏసీబీ కౌన్సిల్ చెప్పడంతో, లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. మధ్యాహ్నం 2.15కి లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. పిటిషన్‌పై హైకోర్టులో ఇరుపక్షాలు వాదనలు వినిపించాయి.**



హైకోర్టులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఊరట లభించింది. 10 రోజుల వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దని హైకోర్టు స్పష్టం చేసింది. అలగే డిసెంబర్ 30లోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 27వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు. అయితే ఈ కేసులో దర్యాప్తు జరగాల్సిందే అని హైకోర్టు తేల్చి చెప్పింది. ఫార్మూలా -E -రేస్‌లో తనపై వేసిన కేసును క్వాష్ చేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వేసిన పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు సాగాయి. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు అడ్వకేట్ సుందరం వాదనలు వినిపించారు. కేటీఆర్‌పై పెట్టిన పీసీ యాక్ట్ వర్తించదన్నారు. కేటీఆర్ లబ్ధి పొందినట్లు FIRలో ఎక్కడా లేదన్నారు సుందరం. ఫార్ములా -E- రేస్ అగ్రిమెంట్ జరిగిన 14 నెలల తరువాత కేసు పెట్టారని కోర్టుకు తెలిపారు. ఎన్నికల నిబంధన ఉల్లంఘన జరిగితే ఎన్నికల కమిషన్ పరిశీలించాలి కానీ ఏసీబీకి ఏం సంబంధమని ప్రశ్నించారు? ఇటు ప్రభుత్వం తరుపున ఏజీ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఎఫ్ఐఆర్‌లో అన్ని విషయాలు పొందుపరచడం కష్టమంటూ కోర్టుకు తెలిపారు. విచారణ మొదలుకాకుండానే కేటీఆర్ క్వాష్ పిటిషన్ వేశారన్నారు. ఇరువురి వాదనలతో హైకోర్టు వారం రోజుల పాటు ఊరటనిస్తూ తీర్పు వెలువరించారు. 10 రోజుల వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దని హైకోర్టు తెలిపింది. డిసెంబర్ 30లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

### జైలుకెళ్లి యోగా చేస్తానన్న కేటీఆర్ ఎందుకు
## భయపడుతున్నారు?: మంత్రి సీతక్క

**హైదరాబాద్:** పార్లమెంటులో అంబేడ్కర్‌ను, అసెంబ్లీలో దళిత స్పీకర్‌ను అవమానించారని మంత్రి సీతక్క అన్నారు. అసెంబ్లీ ఆవరణలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆమె మాట్లాడారు. క్యాబినెట్ ఆమోదం తీసుకొని ఫార్ములా ఈ-రేసుకు కేటీఆర్ డబ్బులు చెల్లించారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ అనుమతి లేని అంశానికి సభలో చర్చ ఎందుకు అని అడిగారు. గవర్నర్ క్లియరెన్స్ ఇచ్చిన కేసుకు సభలో చర్చ అవసరం లేదని చెప్పారు. బీఏసీలో ఫార్ములా ఈ-రేసు మీద చర్చ కోసం భారాస ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. ముసుగు వేసుకుని భారాస రాజకీయం చేస్తోందని విమర్శించారు.

# కొండపై పాలిటిక్స్‌కి నో..!

**తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలపై టీటీడీ సీరియస్**


**టీటీడీ తిరుమల వెంకన్న క్షేత్రంలో పాలిటిక్స్‌కు చోటు లేదు...కొండపై ఎవరు రాజకీయంగా వ్యాఖ్యలు చేసిన టీటీడీ సహించేది లేదు**

**తిరుమల పవిత్ర క్షేత్రం, ఇది రాజకీయ వేదిక కారాదు... తిరుమల పవిత్రతను కాపాడే విషయంలో వెనుకడుగు వేయకూడదనే..**

**తొలి పాలక మండలి సమావేశంలోనే నిర్ణయం తీసుకున్నాం..టీటీడీ బోర్డులో ఎజెండాగా ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకున్నాం**

**తిరుమల కొండపై రాజకీయ వ్యాఖ్యలు చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించం : చైర్మన్ బీఆర్ నాయుడు**

తిరుమల వెంకన్న క్షేత్రంలో పాలిటిక్స్‌కు టీటీడీ నో ఛాన్స్ అంటోంది. శ్రీవారి దర్శనం కోసం వచ్చే పొలిటికల్ లీడర్ల కామెంట్స్ పట్ల టీటీడీ సీరియస్‌గా వ్యవహరిస్తోంది. తిరుమల ప్రశాంతతను దెబ్బతీసేలా కొండపై ఎవరు రాజకీయంగా వ్యాఖ్యలు చేసిన టీటీడీ సహించేది లేదంటోంది . ఈ మేరకు ఛైర్మన్ బీఆర్ నాయుడు తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు చేశారు. తిరుమల పవిత్ర క్షేత్రం, ఇది రాజకీయ వేదిక కారాదని పేర్కొన్నారు. ఎవరు రాజకీయంగా తిరుమలను వేదికగా చేసుకుంటే చర్యలు తప్పవన్నారు. తిరుమల పవిత్రతను కాపాడే విషయంలో వెనుకడుగు వేయకూడదనే తొలి పాలక మండలి సమావేశంలోనే నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేశారు. టీటీడీ బోర్డులో ఎజెండాగా ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకున్నామని



చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. తిరుమల కొండపై రాజకీయ వ్యాఖ్యలు చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించమన్నారు. నిన్న తిరుమల శ్రీవారి దర్శించుకున్న తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ మాజీ మంత్రి కామెంట్స్‌పై స్పందించారు. తిరుమల వేదికగా రాజకీయ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న టీటీడీ ఈ మేరకు చర్యలు తీసుకునేలా విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. తిరుమల ప్రశాంతతను దెబ్బతీసేలా కొండపై ఎవరు రాజకీయ వ్యాఖ్యలు చేసినా సంహించేదేలేదు. తిరుమల పవిత్ర క్షేత్రం. ఇది రాజకీయ వేదిక కాదు. ఎవరు రాజకీయంగా తిరుమలను వేదికగా చేసుకున్నా చర్యలు తప్పవని గతంలోనే హెచ్చరించడం జరిగింది.

## కోటి లింగాల మహా క్షేత్ర నిర్వహణ బాధ్యతను
# మార్చనున్న ఎండోమెంట్

**తాళ్లాయపాలెం పీఠానికి అప్పగింత**

**జగ్గయ్యపేట డిసెంబర్20 సూర్య న్యూస్** : మండలంలోని ముక్త్యాల గ్రామంలో వేంచేసియున్న శ్రీ కామాక్షి సమేత పంచముఖ అమృత లింగేశ్వర కోటి లింగ హరిహర





స్వామి మహా క్షేత్రం సుమారు 40 ఎకరాలలో 10 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణాలను కలిగి ఉంది. ఈ క్షేత్రాన్ని నిర్మించిన శాశ్వత ధర్మ కర్త అయిన గద్దె ప్రసాద్ 2009 సంవత్సరంలో ప్రభుత్వ ఎండోమెంట్ వారికి అప్పగించారు. అప్పటి నుండి ఎండోమెంట్ ,స్వామి అమ్మవార్ల కు ధూపదీప నైవేద్యాలు మరియు పూజారులు, సిబ్బంది జీతభత్యాలను అందిస్తున్నారు. దీనితో పాటు గత ప్రభుత్వ హయాంలో కృష్ణా నది మీద కేంద్ర ప్రభుత్వం నేషనల్ హైవే రోడ్డు తో పాటు బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని పరిశీలించారు. దీనితో రాబోయే కాలంలో ఈ క్షేత్రం దినదిన ప్రవర్ధమానమవుతుందని భక్తులు ఆశిస్తున్నారు. ఇటువంటి క్షేత్రాన్ని మెయింటైనెన్స్ పేరుతో తాళ్ళాయి పాలెం శివస్వామి వారి పీఠానికి ప్రభుత్వం పూర్తిగా అప్పగించాలనే యోచన చేస్తుంది. ఈ విషయాన్ని ఎండోమెంట్ అధికారి ఏసి సీతారామయ్యను వివరణ అడుగగా ఎండోమెంట్ యాక్ట్ 145 ప్రకారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన మీడియాకు తెలియజేసారు. ప్రస్తుతం స్వామి దర్శనానికి విచ్చేసినట్లు ఆయన తెలియజేశారు.

## రాజమండ్రి స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పిగా...
# బి.రామకృష్ణ బాధ్యతలు స్వీకరణ



**రాజమహేంద్రవరం సిటీ డిసెంబర్ 20సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా కు డి.ఎస్.పి( స్పెషల్ బ్రాంచ్) గా బి. రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసినారు. 1991 బ్యాచ్ కు చెందిన బి. రామకృష్ణ గతంలో ఎస్. డి.పి.ఓ గా రామచంద్రపురం, కోనసీమ జిల్లా నందు విధులు నిర్వహిస్తూ, ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాకు డి.ఎస్.పి( స్పెషల్ బ్రాంచ్) గా నియమితులయ్యారు.

## హింసకు వ్యతిరేకంగా కలిసికట్టుగా
# ఒకే స్వరం : డాక్టర్ అరుణ

**గుంతకల్లు డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** మహిళలపై అత్యాచారాలను అరికట్టండి మహిళా హింస నిరోధించండి నేటి సమాజంలో మహిళలను పనిచేసే చోటు అయితే



నేమి ఇంట్లోనైతే నేమి, కాలేజీలో అయితే నేమి , సమాజంలో అయితేనేమి హింసకు గురి చేస్తున్నారు. ఈ హింసకు వ్యతిరేకంగా జాతీయస్థాయిలో ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా డాక్టర్ అరుణ మరియు హరిత ఆధ్వర్యంలో ఆరోగ్య విద్య బోధకుడు సత్యనారాయణ వేణుగోపాల్ మరియు ఏఎన్ఎంలు సూపర్వైజర్ ఆశా కార్యకర్తల సహకారంతో జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత అంటే అణచివేత కాదని, హింసకు వ్యతిరేకంగా కలిసికట్టుగా ఒకే స్వరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ భయం లేకుండా జీవించడానికి అర్హులని, నిశ్శబ్దాన్ని చేద్దాం హింసను అంతం చేద్దామనే స్లొగన్స్ తో ర్యాలీ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుంచి గుంతకల్లు పట్టణ పురవీధుల గుండా ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైత్రి సంఘం అధ్యక్షులు రమేష్, రాధ మరియు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షునిగా
# ఒమ్మి రఘురామ్

**పార్టీ మనిషికి కీలక పదవి**

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 20సూర్య న్యూస్** వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావానికి ముందు నుండి జగన్ తోనే



ఉంటూ జగ్గంపేట నియోజ కవర్గంలో పార్టీ కష్టకా లంలో ఉన్న ప్రతిసారి పార్టీ క్యాడర్ కు ధైర్యాన్ని నింపుతూ పార్టీ జెండాను నిలబెట్టడమే కాకుండా పార్టీ ఏ పని అప్పగించిన ఎంతో వ్యయప్రయాసల కోర్చి భాధ్యత గా పని చేసే ఒమ్మి రఘురామ్ ను కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షునిగా నియమించినట్లు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు. ఒమ్మి రఘురామ్ గతంలో వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అమలాపురం పార్లమెంటు జిల్లా బూత్ కమిటీల ఇన్చార్జ్ గా రామచంద్రాపురం, తుని అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకునిగా బాధ్యతలు నిర్వహించారు. రఘురామ్ సతీమణీ ఒమ్మి బిందుమాధవి జగ్గంపేట జడ్పీటీసీ గా భాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ పార్టీ ఏ పని అప్పగించిన ప్రతిఫలం ఆశించకుండా పార్టీ గెలుపుకు పనిచేస్తూనే ఉంటానని నాపై నమ్మకంతో కాకినాడ జిల్లా బూత్ కమిటీలు భాధ్యతలు అప్పగించిన జగనన్నకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు కురసాల కన్నబాబు కి ఇతర పార్టీ నాయకులు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. కాకినాడ జిల్లాలో బూత్ కమిటీల బలోపేతానికి నియోజకవర్గ సమన్వయకర్తలతో సహకారంతో కృషిచేస్తానని అన్నారు. జిల్లాలో పార్టీ శ్రేణులు అందరూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీని పటిష్ట పరిచి గెలుపుకు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు రఘురామ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్ఎంసి ఆసుపత్రిలో కళ్ళజోళ్ల వితరణ

**ఏలూరు డిసెంబర్ 20 సూర్య న్యూస్** ఇటీవల కాలంలో నూతనంగా ప్రారంభించిన ఎస్ఎంసి ఆసుపత్రిలో కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి కళ్ళజోళ్ళు అవసరమైన 200 మందికి కళ్ళజోళ్ళను లయన్ అవినాష్ రాజు చుక్కా, లయన్ జె రంగారావు, లయన్ బి వి రమణమూర్తిల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కళ్ళజోళ్లను ఎస్ఎంసి విద్యాసంస్థల అధినేత అవినాష్ రాజు చుక్కా, ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ఆర్థిక వితరణ తో కొనుగోలు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవినాష్ రాజు, రంగారావు, రమణమూర్తిలు మాట్లాడుతూ ఎస్ఎంసి ఆసుపత్రి చేస్తున్న సేవలు మరువలేనివని, గ్రామీణ ప్రాంతంలో అత్యంత అధునాతనమైన వైద్య పరికరాలతో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిని ప్రారంభించి వారు చేస్తున్న సేవలు అత్యంత సాహసోపేతమైన వన్నారు. ప్రతినెల ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ రోగులకు అవసరమైన అన్ని రకాల





వైద్య సేవలను అందిస్తూ ఉచితంగా మందులను సరఫ రా చేయడం అభినందనీయమన్నారు. ఆస్పత్రి వైద్యురాలు తన్యరాజ్ చుక్కా అతి చిన్న వయసులో స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ఆమె చేసిన పూర్వజన్మ సుకృతంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు గోనెసంచుల కొరతలేదు

**: జెసి పి. ధాత్రిరెడ్డి**

**ఏలూరు డిశంబరు 20 సూర్య న్యూస్:** ఖరీఫ్ పంట ధాన్యం కొనుగోలుకు గోనెసంచుల కొరతలేదని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ అదేశాల



మేరకు ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనె సంచులను ముందుగానే మండల ప్రధాన కార్యాలయాలయందు సిద్ధంగా ఉంచామన్నారు. ధాన్యం కొనుగోలుకు ముందుగానే రైస్ మిల్లులు వద్ద గోనెసంచుల నాణ్యతను తనిఖీ చేయించి, ధాన్యం ముందుగా వచ్చే మండలములో ప్రతి ఒక్క రైతు అవసరార్ధం రైతు సేవా కేంద్రాల్లో , యంపిఎఫ్ సి గోదాములలో 42 లక్షల గోనెసంచులను అందుబాటులో ఉంచామని, తద్వారా ఖరీఫ్ ధాన్యము కొనుగోలుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. గోనె సంచులు పంపినప్పుడు రైస్ మిల్లు వద్ద మొదటి స్థాయిలోను, రైతు సేవా కేంద్రము వద్ద 2వ స్థాయిలో గోనే సంచుల నాణ్యత ను పరీక్షించి పంపడం జరిగిందన్నారు. పొరపాటున చిరిగిన గోనె సంచులు అందినట్లు రైతులు తెలిపినచో వాటి స్థానములో మంచి గోనే సంచులు పంపి రైతులకు ఏటువంటి అసౌకర్యము కలుగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చిరిగిన గోనే సంచులు రైతులకు ఇస్తే సంభంధిత రైస్ మిల్లు/ రైతు సేవా కెంద్రము సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏలూరు జిల్లా లో 3.4 లక్షల టన్నుల ధాన్యము కొనుగోలు గానుబి 85 లక్షల సంచులు అవసరం కాగా ఈనాటి వరకు 78.28 లక్షల గోనె సంచులను ముందస్తుగా పంపిణి చేశామన్నారు. ధాన్యం కొనుగోలు విషయములో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448, 7702003584, టోల్ ఫ్రీ నెంబరు18004256453 లకు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు.

## అహుడా చైర్మన్ టిసి.వరుణ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన
## జనసేన పార్టీ నియోజకవర్గం సమన్వయ భాద్యుడు
# వాసగిరి మణికంఠ

**గుంతకల్లు డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** అనంతపురం పట్టణం అహుడా కార్యాలయంలో గుంతకల్లు నియోజవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యుడు వాసగిరి మణికంఠ మరియు



గుంతకల్లు జనసేన నాయకులు అహుడా చైర్మన్ టి.సి వరుణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ అహుడా పరిధిలో గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించామన్నారు. ముఖ్యంగా రెండు మున్సిపాలిటీలు కలిగిన గత ప్రభుత్వంలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గుంతకల్లు నియోజకవర్గం లో (మౌలిక సదుపాయాలు) అర్బన్ డెవలప్మెంట్ కు రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. దీనికి అహుడా చైర్మన్ టి.సి వరుణ్ సానుకూలంగా స్పందించి కచ్చితంగా పట్టణాల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ కరే గౌడ ,మంజునాథ్ గౌడ, జనసేన అనంతపురం నగర అధ్యక్షులు బాబు రావు జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, జనసేన సీనియర్ నాయకులు రంజిత్, కసాపురం సుబ్బయ్య, అమర్, లారెన్స్, విజయ్ కుమార్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ కార్గో
# డోర్ డెలివరీ మాసోత్సవాలు

**క్రిస్టమస్, సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్టీసీ అదనపు సర్వీసులు**

**కారుణ్య నియామకంలో 9 మంది అభ్యర్థులు ఎంపిక**

**ఏపీఎస్ ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణాధికారి వరప్రసాద్**

**ఏలూరు /పశ్చిమగోదావరి డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏలూరు జిల్లా వ్యాప్తంగా కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాల సందర్భంగా ఏలూరు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్విఆర్ వరప్రసాద్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ లోప్రయాణికులు,క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి పర్వదినాల సందర్భంగా బంధువులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలతో, ఆత్మీయతను అందించే విధంగా కొన్ని ఆహార పదార్థాలు వారి అభిమానానికి తగిన విధంగా డోర్ డెలివరీ అందించడానికి మక్కువ చూపుతూ ఉంటారు. దానికి అనుగుణంగా ఏపీఎస్ఆర్టీసీ కార్గో ద్వారా ఈనెల 20వ తేదీ నుండి జనవరి 19 వరకు ఒక కేజీ నుండి 50 కేజీల వరకు ఒక కిలోమీటర్ నుండి పది కిలోమీటర్ల వరకు ఉచిత డోర్ డెలివరీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఉభయగోదావరి జిల్లాల్లో సంక్రాంతి సంబురాలు మిన్నంటు తాయని హైదరాబాద్ ,బెంగళూరు,విశాఖపట్నం తదితర ప్రాంతాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉభయగోదావరి జిల్లా వాసులు తమ సొంత గ్రామాలకు చేరుకుంటారు కాబట్టి ఏలూరు జిల్లాలోని ఏలూరు, జంగారెడ్డిగూడెం,నూజివీడు డిపోల నుండి హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుండి జిల్లా వాసులు ఇక్కడికి చేరుకునేందుకు వీలుగా 117 బస్సులు ఏర్పాటు చేశామని,ఈ బస్సులకు ఆన్లైన్ రిజర్వేషన్ ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని బస్సులు పెంచడం జరుగుతుందన్నారు. ఒకేసారి రాను పోను రిజర్వేషన్ చేయించుకున్న వారికి పది శాతం రిజర్వేషన్ లో రాయితీ సౌకర్యం కల్పించామన్నారు. కారుణ్య నియామకం క్రింద 9 మందికి ఎంపిక ప్రక్రియ జరిగిందని త్వరలో ఆర్టీసీలో వారికిచ్చిన ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడానికి చేరుతారని రాబోయే క్రిస్మస్,నూతన సంవత్సర,సంక్రాంతి సమయాల్లో ఆర్టీసీ సేవలు ఉపయోగించుకోవాలని ఎన్విఆర్ వరప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిపో మేనేజర్ బి. వాణి,కార్గో కమర్షియల్ మేనేజర్ సుబ్బారావు,పి ఆర్ ఓ నరసింహం పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలి

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**




**జగ్గయ్యపేట డిసెంబర్20 సూర్యన్యూస్** విద్యతో పాటు తమకు నచ్చిన క్రీడల్లో కూడా విద్యార్థులు ప్రతిభ చూపాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఇటీవల జగ్గయ్యపేటలోని రాంకొ శ్రీ సీత రామమ్మాల్ మందిర్ స్కూల్లో కరాటే చీఫ్ ఎగ్జామినర్ మిస్టర్ బెన్నీ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ లో 45 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 9 మంది విద్యార్థులు ఎల్లో, ఆరంజ్, బ్లూ బెల్టులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జగ్గయ్యపేట పట్టణంలో లిటిల్ ఏంజిల్స్ స్కూల్లో నిర్వహించిన బెల్ట్ అవార్డింగ్ ఫంక్షన్ కు ముఖ్య అతిథిగా శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వివిధ రకాల క్రీడల్లో ప్రతిభ చూపాలని అన్నారు. విద్యార్థులు తమకి ఆసక్తి ఉన్న క్రీడల్లో పాల్గొంటూ,మంచి ప్రావీణ్యత సంపాదించాలని అన్నారు. క్రీడలు మానసికఉత్సాహానికి దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ ప్రసాద్ ,కరాటే చీఫ్ ఎగ్జామినర్ మిస్టర్ బెన్నీకుమార్, కరాటే కోచ్ నాయక్,లిటిల్ ఏంజిల్స్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ ఆచార్యులు,పిడి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం

**పత్తికొండ డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** మండలంలోని నలకదొడ్డి గ్రామంలో, నియోజకవర్గంలోని పగిడిరాయి గ్రా





మంలో నిర్మించిన సిసి రోడ్లు మరియు గోకులం షెడ్లను ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ ప్రారంభించారు. గ్రామస్తులు ఎమ్మెల్యే కు స్వాగతం పలికి గ్రామ ప్రజలు ఎడ్ల బండి పై ఊరేగించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు. గ్రామా లలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ లో సిమెంటు రోడ్ల పనులు ప్రారంభించి వాటిని పూర్తి చేశామని తెలిపారు. గ్రామాలకు ఇంటింటికి తాగునీటి కొలాయిలు ఏర్పాటు చేస్తామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోక పోవడంతో గ్రామాలు అభివృద్ధిలో వెనుకబడిపోయాయని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో పల్లెల అభివృద్ధి కోసం నిధులను కేటాయించినట్లు తెలిపారు. గ్రామాల్లో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లి అమ్మవారి శాలలో ఘనంగా
# ధనుర్మాస పూజలు

**వేంపల్లి డిసెంబర్ 20 సూర్య న్యూస్:** పట్టణంలోని మెయిన్ బజార్లో వెలసిన 120 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కనక పరమేశ్వరి దేవస్థానంలో ధనుర్మాష పూజలు



ఆలయంలో ప్రతిరోజు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. శ్రీ వాసవి కనకపరమేశ్వరి, దేవి కి ఆలయం అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి, నేతృత్వంలో ప్రతిరోజు ఉదయం 5 గంటలకు ఏక వర్తి, ద్వితీయ వర్తి, పంచ వర్తి, నక్షత్ర ద, కుంభ మహా మంగళ, హారతులు వేదమంత్రాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం ధనుర్మాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని మూలవిరాట్ అమ్మవారు భ్రమరాంబ అలంకారంలో దర్శనమిచ్చారు అని తెలిపారు, ఉత్సవమూర్తి అమ్మవారిని ఉన్ని వస్త్రాల0 కారణలో భ్రమరాంబ అలంకరించారు ఈ ధనుష్ మాసంలో ప్రతి శుక్రవారం ప్రత్యేక అలంకారం చేసి విషయ పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారని తెలిపారు వేంపల్లి పట్టణ మహిళలు కుంభ పూజ, కుంకుమార్చన,లలితా, సహస్రనామాలు, వాసవి అష్టోత్తర,నామావళి పారాయణం చేశారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరికృష్ణ ఆర్యవైశ్య, మహిళా మండలి అధ్యక్షురాలు, పచ్చిపులుసు ప్రవీణ, ఆర్యవైశ్య యువజన సంఘం మరి కొంతమంది , భక్తులు, పాల్గొన్నారు.

## రావిరాలలో త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తాం
### ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట డిసెంబర్20 సూర్య న్యూస్** కనుచూపుమేరలో కృష్ణా నదిలో నీళ్లు ఉన్నప్పటికీ త్రాగటానికి నోచుకోని రావిరాల గ్రామ ప్రజల కోసం శాసనసభ్యులు శ్రీరాం



రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఆ గ్రామానికి మంచినీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మరియు గ్రామస్తులతో కలిసి శుక్రవారం కృష్ణానది లోపల సరైన ప్రదేశం కోసం పరిశీలించారు.దానికి సంబంధించిన అంచనాలను తయారు చేసి ఇవ్వవలసిందిగా డిపార్ట్మెంట్ వారిని ఆదేశించారు. రావిరాల గ్రామంతో పాటు జయంతిపురం, చిల్లకల్లు గ్రామాలకు కూడా దాన్ని విస్తరణ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయమని కోరారు. అందుబాటులో ఉన్న నిధులతో తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంజూరు చేయించి గ్రామాలకు నీటిని అందిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 24కి వాయిదా పడిన పేర్ని జయసుధ బెయిల్ పిటీషన్



**మచిలీపట్నం డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటీషన్ ఈనెల 24కి వాయిదా పడింది. కేసుకు సంబంధించి పోలీసుల సీడీ ఫైల్ ఇంకా అందనందున కౌంటర్ దాఖలుకు సమయం కావాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ న్యాయమూర్తిని కోరారు. అప్పటి వరకు ఎటువంటి అరెస్ట్ చేయమని తెలియజేస్తూ మెమో దాఖలు చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. దీంతో ఆమె అప్పటికప్పుడు మెమో దాఖలు చేశారు.

## రైతు సేవా సిబ్బంది సామర్థ్యం పెంపు పై
# శిక్షణ కార్యక్రమం

**చిలమత్తూరు డిసెంబర్20 సూర్య న్యూస్ :**హిందూపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల రైతు సేవా కేంద్ర సిబ్బందికి సామర్థ్యం పెంపుపై శిక్షణ కార్యక్రమం




నిర్వహణలో భాగంగా వివిధ పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం ,ప్రకృతి వ్యవసాయం, వివిధ పంటలలో చీడపీడల నివారణ చర్యలు, ఎన్.పి.ఎస్.ఎస్ మరియు సి. యల్ . యస్ యాప్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.శ్రీ రామసుబ్బయ డాట్ సెంటర్ పుట్టపర్తి వివిధ పంటల లోని పురుగులు మరియు తెగుళ్ళ యాజమాన్యం గురించి వివరించడం జరిగింది.సూక్ష్మనీటిపారుదల (ఏపీఎంఐపి) శ్రీ సుదర్శన్ మాట్లాడుతూ స్ప్రింక్లర్ల పరికరాలు 30 వేల హెక్టార్లు సత్యసాయి జిల్లాకు మంజూరువడం జరిగిందని వీటిని అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సిబ్బందికి తెలియడం జరిగింది. ఉద్యాన అధికారి శ్రీ మహేష్ నాయక్ మాట్లాడుతూ మామిడిలో పూతకు యాజమాన్య పద్ధతులను మరియు వివిధ పథకాలు వివరించడం జరిగింది. సహాయ వ్యవసాయ సంచాలకులు,హిందూపురం డివిసన్ శ్రీ అల్తఫ్ అలీఖాన్ మాట్లాడుతూ ప్రతి ఆర్ ఎస్ కే సిబ్బంది తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయాలని ఆర్ యస్ కే సిబ్బందికి సూచించడం జరిగింది. రైతులకి అందుబాటులో ఉండి తగిన సలహాలు సూచనలు చేసి రాగి పంట విస్తీర్ణాన్ని పెంచి అధిక దిగుబడి సాధించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సిబ్బంది సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపిడి శ్రీ సుదర్శన్ , ఏడిఏ రెగ్యులర్ హిందూపురం శ్రీ అల్తాఫ్ అలీఖాన్, డాట్ సెంటర్ వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీ రామసుబ్బాయ ,హెచ్ఓ శ్రీ మహేష్ నాయక్,సిరికల్చర్ అధికారి శ్రీ రమణ రెడ్డి, జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఏ డి ఏ సనావుల్లా, డివిజన్ లోని మండల వ్యవసాయ అధికారులు వంశిక్రిష్ణ, ముని క్రిష్ణ, సురేంద్ర నాయక్ , శ్రీలత,విజయభారతి, ఏ.ఇ.వో లు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం మిల్లుకు చేరిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు

### సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదు... తేమశాతంలో కచ్చితత్వం ఉండాలి

### పెట్టుబడి తగ్గించి...ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటాం...గంగూరు రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలును పరిశీలించిన సీఎం

**కృష్ణా /బ్యూరో పెనమలూరు డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదు, తేమశాతంలో కచ్చితత్వం ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే అకౌంట్లో డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగితే రైతులకు శ్రమ తగ్గడంతో పాటు ఉత్పత్తిని పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. పెట్టుబడి తగ్గించి రైతులను అప్పుల ఊబి నుండి బయటకు తీసుకొచ్చి ఉపశమనం కలిగించడంతో పాటు ఆదాయం పెంచాలన్నదే తమ సంకల్పమన్నారు. కృష్ణా జిల్లా, పెనమలూరు నియోజకవర్గం, గంగూరు రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలును పరిశీలించారు. రైతుల నుంచి ధాన్య సేకరణ ఎలా చేస్తున్నారో సీఎంకు రైతు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. అనంతరం తాము ధాన్యం ఎలా అమ్ముతున్నది సీఎంకు రైతులు వివరించారు. గతేడాది కంటే ఈ ఏడాది పంట ఎక్కువగా వచ్చిందని, మిషన్ కోత వల్ల ఎకరానికి అయిదారు వేలు కలిసి వచ్చిందని రైతులు చెప్పారు. కోసిన గడ్డిని బయోఫ్యూయల్ ప్లాంట్ వాళ్ళ తీసుకుంటే మరో రూ.5 వేల వరకూ వస్తుందని రైతులకు సీఎం తెలిపారు. ధాన్యం కొన్న 48 గంటల్లోనే డబ్బులు జమ అవుతున్నాయా అని సీఎం అడగ్గా...డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని రైతులు సమాధానమిచ్చారు. ప్రోక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా... వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సిఎంకు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. సాగు చేస్తున్న పొలాన్ని బట్టి రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. అనంతరం ధాన్యం తేమశాతాన్ని ఎలా గణిస్తారో స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు.





తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లులో కూడా అంతే రావాలని, మార్పు వస్తే చర్యలు తీసుకుంటామని సీఎం అన్నారు.

**ఒకరోజు ముందుగానే రైతులకు ధాన్యం డబ్బులు...** రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం తేమశాతం పరిశీలించిన అనంతరం మిల్లుకు చేరిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు వేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. ఒకరోజు మందుగానే రైతులకు ధాన్యం డబ్బులు ఇస్తే మరింత సంతోషిస్తారు. క్షేత్రస్థాయిలోకి నేను వచ్చింది రైతులతో మాట్లాడటానికే. మీ సూచనలు, సలహాలు కూడా తీసుకునేందుకు వచ్చాను. ఏ పంట పండిస్తే ఎక్కువ ఆదాయం వస్తుందో రైతులు ఆలోచించుకోవాలి. భూమి, వాతావరణ పరిస్థితులు అంచనా వేసుకుని పంట సాగు చేయాలి. నీళ్లు సరైన సమయంలో ఇవ్వకపోవడంతోనే రైతులు నష్టపోతున్నారు. అకాల వర్షాలతో అప్పులపాలవుతున్నారు. గత 5 సంవత్సరాలు కాలువల్లో పూడిక తీయలేదు. పట్టిసీమ ద్వారా సకాలంలోనే వరినాట్లకు నీరందిస్తాం. వ్యవసాయం మన సంస్కృతి, వ్యసనం. రైతుకు ఒక్కరోజు పొలం చూడకపోయినా నిద్రరాదు. సొంత భూమిలో చేసినా, కౌలుకు చేసినా రైతులకు ఆదాయం రావాలి. ధాన్యం ఆరబెట్టేందుకు రైతులు కోరిన విధంగా డ్రయర్ మిషన్లు పొలం వద్దకే పంపే ఏర్పాటు చేస్తాం.' అని సీఎం సీఎం అన్నారు. కాలువలపై ఎంక్రోచ్ మెంట్ ఉండటం వల్ల నీరు సరిగా రావడం లేదని అధికారులు సీఎంకు తెలపగా...వాటిని తీసేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంట దిగుబడి సరిగా రాని రైతుకు బెస్ట్ ప్రాక్టీసస్ ఆచరించి పంట దిగుబడి పెంచేలా అధికారులు గైడ్ చేయాలన్నారు. ఏ పంటకు ఎంత డిమాండు ఉంది, మార్కెటింగ్ ఎలాగనేది కూడా రైతులకు అధికారులు చెప్పాలన్నారు. అనంతరం రైతులకు సీఎం చంద్రబాబు టార్పాలిన్ పరదాలు పంపిణీ చేశారు.

### కౌలు రైతులకు కౌలు రుణాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపిన
## జిల్లా వ్యవసాయ అధికారి

**సి.బెలగల్ డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** మండలంలోని కొండాపురం గ్రామం నందు సేంద్రియ పద్ధతుల ద్వారా సాగు చేస్తున్న వరి ధాన్యాన్ని జిల్లా వ్యవసాయ అధికారి పిఎల్



వరలక్ష్మి పరిశీలించడం జరిగింది. అదేవిధంగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడుతూ ఎలాంటి ఎరువు,పురుగు మందులు లేకుండా సాగు చేస్తున్న వరి విత్తనాల ధాన్యాన్ని




సేకరించి బెంగళూరు టెస్టింగ్ ల్యాబ్ పంపుతున్నట్లు పి.యల్ వరలక్ష్మి గారు, మరియు సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ యం. చైతన్య సాగర్ కర్నూల్ వారు తెలిపారు. అదేవిధంగా కలెక్టర్ ఆదేశాల మేరకు కౌలు రైతులకు కౌలు రుణాలు తమ గ్రామ పరిధిలోని ఉన్నటువంటి బ్యాంకు నందు తీసుకోవచ్చని తెలియజేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. అనంతరం సేంద్రియ వ్యవసాయ ద్వారా పండించిన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ గారు మాట్లాడుతూ రైతులు ఈ యొక్క కౌలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈఓ హిమబిందు ఆర్బికే ఇన్చార్జిలు మరియు %గ్దీచీఖీ% సిబ్బంది మరియు ఎఫ్ఈఓ సీఈవో మధుసూదన్ రెడ్డి, రైతులు లింగన్న రఘునాథరెడ్డి మద్దిలేటి హనుమంతు మరియు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వైకాపా అనుబంధ విభాగ సంఘాల...
## జిల్లా అధ్యక్షులుగా ఆలూరు వాసులు

**తమపై నమ్మకంతో తమకు బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలిపిన కే.శశికళ మరియు రామాంజనేయులు**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 20 సూర్య న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో పలు అనుబంధ సంఘాల జిల్లా





అధ్యక్షులుగా ఆలూరు వాసులను నియమించటం ఎంతో గర్వించదగ్గ విషయమని ఆలూరు తాలూకా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా వైకాపా కేంద్ర కార్యాలయం నుండి గురువారం రాత్రి విడుదల కాబడిన ప్రకటనలో ఆలూరు నుండి జిల్లా మహిళా విభాగం అధ్యక్షులుగా ఆలూరు మండలం లోని మొలగవల్లి గ్రామానికి చెందిన కె.శశికళ మరియు దివ్యాంగుల విభాగం నుండి రామాంజనేయులు పేర్లు విడుదల చేస్తే ఖరారు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వారికి ఆలూరు ఎమ్మెల్యే బి. విరుపాక్షి అభినందనలు తెలిపారు. అలాగే వైకాపా పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తమపై ఎంతో నమ్మకంతో తమకు బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ అధిష్టానానికి, పార్టీలో తమను గుర్తింపునిచ్చిన వారికి ఎమ్మెల్యే విరుపాక్షి కి జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు కే.శశికళ, మరియు దివ్యాంగుల విభాగం అధ్యక్షులు రామాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వారు మాట్లాడుతూ పార్టీకి వెన్నుదన్నులా ఉండి తమవంతుగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు.

### ఐ.ఎఫ్ టి.యు అనుబంధం ప్రగతిశీల ఆటో వర్కర్స్ యూనియన్
# నూతన కార్యాలయం ప్రారంభం

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు అన్నారు. శుక్రవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని గూడూరు బైపాస్ రోడ్డు నందు ఐఎఫ్.టి.యు అనుబంధ ప్రగతిశీల ఆటో వర్కర్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యాలయాన్ని కె.నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఐ. ఎఫ్.టి.యు జిల్లా సహాయ కార్యదర్శి చెన్నకేశవులు అధ్యక్షత వహించారు. ముందుగా ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కోశాధికారి ఎస్.బాలరాజు జెండా ఎగురవేశారు.అనంతరం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు , ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న ,ఐ. ఎఫ్.టి.యు రాష్ట్ర కోశాధికారి ఎస్.బాలరాజు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలో వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని రాజ్యాంగ లౌకిక ప్రజాతంత్ర విలువలను తుంగలో తొక్కి, మతోన్మాద చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిన్నటి రోజున కేంద్రం హోం మంత్రి అమిత్ షా గారు పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్




బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానించడం దారుణమన్నారు. తక్షణమే బిజెపి ప్రభుత్వం అమిత్ షా ద్వారా రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని తెలిపారు. అంతేకాకుండా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని పూర్తిగా విస్మరించాయని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ,పండించిన పంట నిల్వ ఉంచేందుకు కోల్డ్ స్టోరేజ్ లేక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. కార్మికులు సాధించుకున్న హక్కులను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని అన్నారు. మన రాష్ట్రంలోని విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడంతో వేలాదిమంది కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని చెప్పి, నేడు రాష్ట్ర ప్రజలను విస్మరించడం దారుణమని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామన్న హామీలు నేటి వరకు అమలు కాలేదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన మరియు ఇతర నిర్మాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల ఖాతాలో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు హనుమంతు, నాగేంద్ర, మల్లికార్జున, ఆటో యూనియన్ నాయకులు రామలింగ ,నరసింహులు, దుర్గప్ప ,వీరేష్ ,రంగస్వామి గౌడ్ ,రాజు ,జాకిరయ్య హమాలి యూనియన్ నాయకులు నరసింహులు, రామకృష్ణ ,తిమ్మప్ప, భవన నిర్మాణ కార్మికులు చంటి, ఖాజా, పిఓడబ్ల్యూ నాయకురాలు లక్ష్మమ్మ,గంగమ్మ, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు
# భేషారుతుగా క్షమాపణ చెప్పాలి
**రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్ధపల్లి మురళి ప్రసాద్**

**ప్రొద్దుటూరు డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు భేషారుతుగా క్షమాపణ చెప్పాలి రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్ధపల్లి మురళి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పట్టణం పాత బస్టాండ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర హోం మంత్రి అమీషా దేశ ప్రజలకు భేషరుతుగా క్షమాపణ చెప్పాలి అంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం డిమాండ్ చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలు క్షమాపణ చెప్పి వెనక్కి తీసుకోవాలని నల్లా బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేస్తున్నాము అని కేంద్ర హోంమంత్రి అమీషా పార్టీ నుండి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాము లేదంటే మేము పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కడప జిల్లా ఉపాధ్యక్షులు సంగటి పుల్లయ్య మాట్లాడుతూ అమిషా చేసిన వ్యాఖ్యలు మాకు చాలా నిరుత్సాహాన్ని బాధాకరాన్ని మిగిల్చింది. వెంటనే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆయన తెలిపారు.నంద్యాల జిల్లా అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ డాక్టర్ కేంద్రమంత్రి అమీషా బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించి మాట్లాడటం చాలా బాధాకరమని ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు, రాష్ట్ర జాన్ సెక్రటరీ ఉల్లి కిరణ్ కుమార్, రాయలసీమ ప్రధాన కార్యదర్శి సుద్ధపల్లి అరుణ్ కుమార్ రాయలసీమ సోషల్ మీడియా అధ్యక్షులు సి కె కుమార్, కడప జిల్లా ఉపాధ్యక్షులు సంగటి పుల్లయ్య, ప్రొద్దుటూరు నియోజకవర్గం అధ్యక్షులు నారాయణ, నంద్యాల జిల్లా అధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే
# రాజీనామా చేయాలి
**ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేష్**

**పామిడి డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాహెబ్ నీ కేంద్ర హోం మంత్రి పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ ని




అవమానించినందుకు వెంటనే రాజీనామా చేయాలని గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబ్లేస్ పాత్రికేయులు సమావేశం నిర్వహించారు అనంతరం ఓబులేసు మాట్లాడుతూ ఈరోజు మనమందరం ప్రజల్లో హాయిగా జీవిస్తున్నామంటే కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే మనమందరం అలాంటి మహానుభావుడుని కించపరచినందుకు అంబేద్కర్ అంటే ఒక దేవుడు లాంటి వాడు అందరికీ ఉపయోగపడే రాజ్యాంగాన్ని నిర్మించిన రాజ్యాంగ ప్రధాన ఇష్టారాజ్యంగా అవమానించినందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి ఎందుకంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలన కేంద్ర మంత్రి అయ్యావు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాబోయే రోజుల్లో నీకు రాజకీయ భవిష్యత్తు ఉండదని అమీషాపై నిప్పులు జరిగారు.

## షా వ్యాఖ్యలకు సిఐటియు ఖండన

**కుక్కునూరు డిసెంబర్ 20 సూర్య న్యూస్** రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో అంబేద్కర్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన



అవమానకరమైన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను దెబ్బ తీసేవిగా ఉన్నాయని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ విమర్శించారు. గురువారం నాడు ఈ మేరకు సాయికిరణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. డాక్టర్ అంబేద్కర్ రూపశిల్పిగా ఉన్న భారత రాజ్యాంగం గురించి మాట్లాడుతూ అమిత్ చేసిన వ్యాఖ్యలు ఆయన మనువాద దృక్పథాన్ని బయటపెడుతున్నాయని విమర్శించారు,అమిత్ షాను ప్రధాని మోడీ వెనకేసుకురావడం పూర్తిగా నిర్హేతుకమని పేర్కొన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన అమిత్ షాకు హోం మంత్రి పదవిలో కొనసాగే హక్కు ఎంతమాత్రమూ లేదని అన్నారు, పార్లమెంటులో ఇండియా కూటమి ఎంపీలంతా రాజ్యాంగం పట్టుకుని అంబేద్కర్ అంబేద్కర్ అని అరుస్తుంటే ఎన్డీఏ ఎంపీలు మోడీ మోడీ అంటూ కేకలేశారు ఈ నేపథ్యంలో హోం మంత్రి జోక్యం చేసుకొని,అంబేద్కర్ అంబేద్కర్ అదే పదే అనడాన్ని వ్యతిరేకిస్తూ హిందూ దైవాన్ని తలచుకోండి హితవు పలికి అంబేద్కర్ అవమానించేలా మాట్లాడడాన్ని సిఐటియు మండల కమిటీ తీవ్రంగా ఖండించింది అని అన్నారు. నేటి రాజ్యాంగం స్థానంలో మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడానికి బిజెపి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో నేటి రాజ్యాంగ రక్షణ కోసం ఇండియా కూటమి ఎంపీలంతా రాజ్యాంగాన్ని ప్రతులను పట్టుకొని రక్షించాలంటూ నినాదాలు చేస్తుంటే దానికి పోటీగా ఎన్డీఏ ఎంపీలు మోడీ మోడీ అని అరవడం సిగ్గుచేటు అని అన్నారు, భారతదేశానికి ఎంత ప్రమాదం ముంచుకొస్తుందో హోం మంత్రి ప్రకటించడమే ఉదాహరణ అని అన్నారు. భారతదేశంలోని ప్రజాస్వామిక లౌకిక శక్తులన్నీ ఏకమై బిజెపిని ఒంటరి పాటు చేయాల్సిన అవసరం మరొక్కసారి ఈ సంఘటన గుర్తు చేస్తుందని అన్నారు, అమిత్ షా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

### అన్నదాన కార్యక్రమానికి
# విరాళం అందజేత

**గోరంట్ల డిసెంబర్ 20 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలోని సి టి సి కాంప్లెక్స్ వద్ద వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానం నందు శుక్రవారం అయ్యప్ప దీక్ష దారులకు



అన్నదానం కొరకు తెలుగుదేశం మైనార్టీ నాయకుడు స్టోర్ డీలర్ షేక్ అజంతుల్లా బియ్యాన్ని విరాళంగా సన్నిదాన గురుస్వామి మామిడికాయల ఆదినారాయణ స్వామి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఉమా శంకర్, మామిడికాయల హరిప్రసాద్, శ్రీనివాస్ సింగ్, స్టోర్ డీలర్ ఎస్ వి నారాయణ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# సహజ ఇంధన వనరులు పొదుపుగా వాడుకోవాలి
**జిల్లాలో ప్రతి ఇంటిపైన కార్యాలయాలపైన సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటుకు చర్యలు**

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 20సూర్య న్యూస్ :** ఇంధనం వనరులు భవిష్యత్ తరాలకు అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరు ఇంధన పొదుపుపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ముగింపు కార్యక్రమాల సందర్భంగా శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంధన పొదుపు అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జెండా ఊపి ప్రారంభించారు. తొలుత జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్.విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమాలను కాకినాడ జిల్లాలో కూడా గత ఏడు రోజులుగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలో ఇంధన పొదుపుపై వివిధ అవగాహన కార్యక్రమాలు, పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు సందర్భంగా ఇంధనం వనరులు భవిష్యత్ తరాలకు అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరు ఇంధన పొదుపుపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. గృహ ఉపకారణాల్లో నిత్యం మనం వినియోగించే విద్యుత్తు పరికరాలు స్టార్ రేటింగ్ ఉన్నవే మాత్రమే వినియోగించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే గృహాల్లో ఉన్న ఏసీ, రిఫ్రిజిరేటర్లు ఇతర విద్యుత్తు పరికరాలు తక్కువ కరెంటు వినియోగంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రధానంగా పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా





ప్రతి ఇళ్లు, ప్రతి ప్రభుత్వ కార్యాలయం పైన సోలార్ ప్యానల్ ఉండేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకం కింద రాయితీపై సోలార్ ప్యానల్ అందిస్తుందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇంటిపైన 100 చదరపు అడుగులు స్థలంలో ఒక కిలో వాట్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఒక కిలో వాట్ సోలార్ ప్యానల్ ఏర్పాటుచేసుకోవడానికి రూ.70 వేలు ఖర్చు అవుతుందని ఇందిలో 30 వేల రూపాయలు ప్రభుత్వం రాయితీస్తుందన్నారు. సగటున నెలకు వెయ్యి రూపాయలు కరెంటు బిల్లు వచ్చే గృహానికి ఒక కిలో వాట్ సోలార్ ప్యానల్ ద్వారా 330 రూపాయిలు మాత్రమే కరెంటు బిల్లు వస్తుదన్నారు. ఈ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా సంవత్సరానికి సుమారుగా 8వేల రూపాయలు ఆదా చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కాకినాడ జిల్లాలో ప్రతి ఇల్లు ప్రతి ప్రభుత్వ కార్యాలయం పైన సోలార్ ప్యానల్ ఏర్పాటను ఒక ఉద్యమంలా చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకు అనుగుణంగా గ్రామాల వారిగా సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసే ఏజెన్సీలను గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇంధన పొదుపుపై నిర్వహించిన అవగాహన ర్యాలీ కలెక్టరేట్ ఆవరణంలో ప్రారంభమై జిల్లా పరిషత్ జంక్షన్, జీజీహెచ్ రోడ్ మీదుగా బాలాజీ చెరువు వరకు సాగింది. నేటి సత్సంకల్పం- రేపటి వెలుగుల సహకారం కరెంటు ఆదా చేద్దాం - భవిష్యత్ తరాలకు భరోసానిద్దాం అంటూ సీబీఎం కళాశాల విద్యార్థులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నినాదలతో ర్యాలీ ఉత్సాహంగా జరిగింది. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. ప్రసాద్, కాకినాడ పెద్దాపురం జగ్గంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎన్ ఉదయ్ భాస్కర్, ఎ. ప్రభాకర్, వీరభద్రరావు, ఏడీఈలు, ఏఎఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర హోం మంత్రి అమిత్ షాను...
# మంత్రి పదవి నుంచి బర్తఫ్ చేయాలి
**- మాలమహానాడు మహానంది డిమాండ్**


**కర్నూలు బ్యూరో డిసెంబర్ 20సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరులో అంబేద్కర్ సర్కిల్ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను




అవమానకరంగా విమర్శించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని రాస్తారోక, నిరసన, కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా చట్ట సభల్లోకి వచ్చిన అమిత్ షా బాధ్యతగల కేంద్ర హోం మంత్రి పదవిలో ఉండి మతోన్మాదిగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు.ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రపంచ దేశాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో, సూచనలు పాటిస్తుంటే ఈ మతోన్మాదులు కుల అహంకార భావంతో మాట్లాడుతున్నారని యావత్తు ప్రజానికం భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన సమయం వచ్చిందనిఆయన అన్నారు.ఈ దేశం స్వేచ్ఛసౌభాగ్యాలతో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉందంటే భారత రాజ్యాంగం వలనేనని ఆయన అన్నారు.అమిత్ షాకు మతోన్మాదానికి వ్యతిరేకంగా దశలవారీగా ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఇప్పటికైనా అమిత్ షా దేశ ప్రజలకు, అంబేద్కర్ వాదులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలూరు తాలూకా కన్వీనర్ భరత్,హొలగుంద మండల కన్వీనర్ మల్లికార్జున, యూత్ కన్వీనర్ వెంకట్ రాముడు, రామాంజనేయులు,మల్లికార్జున,పరమేష్, వెంకటేష్,రాజు,సూరి, నాగ రాజు,నాగేంద్ర, మల్లేష్, ధనుంజయ,రాజప్ప, యాదగిరి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో విన తి పత్రం సమర్పించిన ఎంసీ సుంకన్న

**పామిడి డిసెంబర్ 20 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేయలేని ఉద్దేశంతో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న సంగతి తెలిసినది అందులో భాగంగానే



గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు కార్యక్రమం చేపట్టారు రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ కు పలు సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించి పామిడి పట్టణంలో 426, బి 855,బి2, గజిరంపల్లి 421 వంక రాజు కాలువ అక్కజంపల్లి పలు గ్రామాల ప్రజలు గ్రామాల్లో కుమ్మరి కమ్మరి చాకలి ఇనాము భూములను కొంతమంది రాజకీయ నాయకులు అధికారులు అండదండలతో వారు పేర్ల మీద మార్చుకుని అనుభవిస్తున్నారు ఇలాంటి వారిపై మీరు చర్యలు తీసుకోవాలని లేకుంటే రాబోయే రోజుల్లో పచ్చని పల్లె గ్రామాలలో గొడవలు సృష్టి ఖాయమని తెలియజేశారు.ఎందుకంటే ఈ మధ్యకాలంలో చాలామంది ప్రజాప్రతినిధులు ఇష్టానుసారంగా వ్యవహరించి ప్రభుత్వ భూములను అనుభవిస్తున్నారంటే అధికారులు చేతివాటాలు తీసుకొని నిజమైన లబ్ధిదారులకు నష్టం జరగడమే గాక వారు కుటుంబాలు వీధులు పడుతున్నాయి మీరు ఎలాగైనా ఈ సదస్సులు ప్రజలకు ఉపయోగపడే గా ఉండి అందరికీ న్యాయం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### నిరుపేదల వేసుకున్న గుడిసెలకు పట్టాలు వెంటనే
# మంజూరు చేయాలి: సిఐటియు

**గోరంట్ల డిసెంబర్ 20సూర్య న్యూస్** గోరంట్ల మండల పరిధి లోని పాలసముద్రం లో గుడిసెలు వేసుకొన్న ఇల్లు లేని నిరు పేదలకు పట్టాలు మంజూరు చేసి పక్కా గృహాలు



ఇవ్వాలని సీఐటీయూ నాయకులు కోరారు, ఈ సందర్భంగా పాలసముద్రం లో జరిగిన రెవిన్యూ సదస్సులో హైకోర్టు ఆదేశాలు అమలు పరచి ఉత్తర్వులు ప్రకారం మా కుటుంబాలు స్వాధీన అనుభవంలో ఉన్న నివాస ఇంటి స్థలాలకు చట్టబద్ధ నివాస హక్కులు కల్పించాలని, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ కార్యదర్శి అంజనాదేవి అధ్యక్షతన వ్యక్తిగత డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్ రావు కు వినతి పత్రం అందజేశారు,కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య , భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ కొండా వెంకటేష్ మాట్లాడుతూ పేద కుటుంబాలు , సొంత ఇల్లులేని నిరుపేద దళిత మైనారిటీ బిసి వర్గాల కుటుంబాల వారు రోజువారి వ్యవసాయ కూలి, పాచి పని,భవన నిర్మాణ కూలి మీద ఆధారపడి వచ్చిన ఆదాయంతో పాలసముద్రం రెవిన్యూ పొలంలోని సర్వే నంబర్ 125 నందు గుడిసె , తాత్కాలికంగా ఇళ్ళు కట్టుకొని నివాసం ఉన్నారన్నారు, ఇది తప్ప వీరికి వేరే ఆధారం లేదనీ ,నివాస స్థలాలకు హక్కులు కల్పించాలని గతంలో అనేకసార్లు అర్జీలు ఇచ్చారాన్నారు,చివరికి హైకోర్టును ఆశ్రయించగా పేదలకు రెండు నెలల్లో ఇండ్ల పట్టాలు ఇవ్వాలని గౌరవ హైకోర్టు ఆదేశించిందన్నారు, హైకోర్టు ఉత్తర్వులు మేరకు నిరుపేదలకు వెంటనే ఇల్ల మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు ఆంజనేయులు , భాస్కర్ , లక్ష్మీదేవి , అచ్చమ్మ , వెంకట లక్ష్మమ్మ, నూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం
# ఉద్యమాలు నిర్వహించాలి

**దేవనకొండ డిసెంబర్ 20 సూర్య న్యూస్:** నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం పట్ల నిరంతర పోరాటాలు కొనసాగించాలని సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగావారు




మాట్లాడుతూ మండలంలోని యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ నిరంతర పోరాటాలు కొనసాగించాలని పేర్కొన్నారు. మండలంలో యువత కోసం, విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందించేందుకు మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగ యువతను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు రవికుమార్, రామాంజి, పరమేష్,నరేష్, మద్దిలేటి, భాస్కర్, రమేష్, వీరేష్, శ్రీనివాసులు, నరసింహులు, మహబూబ్ బాషా, రాహుల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల నూతన కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులుగా ఎం. రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా అశోక్, నరేష్, రమేష్, మండల కార్యదర్శిగా బి. రవికుమార్, సహాయ కార్యదర్శులుగా నరసింహులు, భాస్కర్, మహబూబ్ బాషా, కోశాధికారిగా ఎం. పరమేష్ లతోపాటు 21 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.

# జిల్లాలో మార్కెట్ ధరలు పెంపు పై జిల్లా కలెక్టర్ సమీక్ష

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 20సూర్య న్యూస్ :** జిల్లాలో మార్కెట్ ధరలు విలువల పెంపుపై శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రిజిస్ట్రేషన్, స్టాంపులు, రెవెన్యూ, జిల్లా పరిషత్తు, సబ్ రిజిస్ట్రార్లు మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. మార్కెట్ ధరలు విలువలు రివిజన్-2024 అంశంపై మార్కెట్ విలువలు పెంపుదల కొరకు తయారు చేసిన ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ అధికారులతో ఈ సందర్భంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ మార్కెట్ విలువలు రివిజన్ 2024 ప్రతిపాదనలను ప్రజల నిమిత్తం ఈ నెల 20 నుంచి రిజిస్టర్ ఆఫీసు నోటీసు బోర్డు, వెబ్సైట్ నందు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ ప్రతిపాదనలపై నేటి నుంచి 24వ తేదీ వరకు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రివిజన్ చేసిన మార్కెట్ ధరలకు ఈ నెల 27న




తుది ఆమోదం తెలపడం జరుగుతుందని ఆమోదం పొందిన తుది మార్కెట్ ధరల విలువలను జనవరి 01, 2025 నుంచి అందుబాటులోకి వస్తాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్తు సీఈవో వీవీవీఎస్.లక్ష్మణరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ కె.ఆనందరావు, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ శివరాం, మార్కెట్ వాల్యూ ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్ జెయుఎన్.జయలక్ష్మి, జగ్గంపేట, పిఠాపురం, పెద్దాపురం, ప్రత్తిపాడు, సామర్లకోట, తాళ్లరేవు తుని, సర్పవరం, కాకినాడ సబ్ రిజిస్ట్రార్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లులో రూ.14వేల కోట్ల పెట్టుబడులు..

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**కర్నూలు డిసెంబర్ 20సూర్య న్యూస్** జిల్లా లో ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో రూ. 14 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు



జపాన్ మరియు ఇండియాకు చెందిన కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసిందన్నారు. అమరావతిలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కంపెనీ ప్రతినిధులు సమావేశమైనట్లు మంత్రి భరత్ తెలిపారు. రాయలసీమలోని ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన ప్రాంతమని సమావేశంలో పెట్టుబడిదారులతో చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. చర్చల అనంతరం ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌లో రూ. 14వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీ ప్రతినిధులు ముందుకొచ్చారన్నారు. జనవరి రెండవ వారంలో సీఎం చంద్రబాబు సమక్షంలో కంపెనీతో ఎంవోయూ చేసుకోనున్నట్లు పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ దూరదృష్టితోనే ఇది సాధ్యమైందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పారిశ్రామిక అభివృద్ధిని పెంచడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు ఒక్కొక్కటిగా అడుగులు పడుతున్నాయన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు రానున్న రోజుల్లో మరెన్నో పెట్టుబడులు వస్తాయన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇది సాధ్యమవుతుందని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఆవిష్కరణలు మరియు పురోగతికి కేంద్రంగా కర్నూలు జిల్లా మారబోతుందని మంత్రి టి.జి భరత్ తెలిపారు.

## కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా

# రాజీనామా చేయాలి

### బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు కొదమల ప్రభుదాసు

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** ఇటీవల రాజ్యసభలో అమిత్ షా అంబేద్కర్ పేరును ప్రస్తావిస్తూ అవమానకరంగా మాట్లాడడానికి నిరసనగా ఎన్టీఆర్ జిల్లా




శుక్రవారం జగ్గయ్యపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాసు మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా డా.అంబేద్కర్ పేరును అవమానిస్తూ పార్లమెంట్ లో మాట్లాడడం భారత జాతి మొత్తాన్ని అవమానించడమే కేంద్ర హెూం మంత్రి మాటల్లో అంబేద్కర్ నామవాచికంపై వ్యంగం ధ్వనిస్తుంది. ఇంతవరకు ఇలా జరగలేదు. పార్లమెంట్ లో రాజ్యాంగ కర్తనే అవమానించడం 1989 అట్రాసిటీ చట్టం ప్రకారం నేరమే అవుతుంది.అంబేద్కర్ ను కాంగ్రెస్ గతంలో అవమానించింది అనే నెపంతో ఇప్పుడు బి జె పి అంబేద్కర్ ను ద్వేషించడం వరకు వెళ్ళడం భారతదేశ ప్రజాస్వామ్య లౌకిక వాద భావజాలం మీద గొడలివేటు. బహుజన్ సమాజ్ పార్టీ దీనిని తీవ్రంగా ఖండిస్తుంది...మరోసారి ఇలాంటి చర్య జరగకుండా ఉండాలంటే వెంటనే హెూం మంత్రి రాజీనామ చెయ్యాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాసు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు పాల్గొని మాట్లాడుతూ, అంబేద్కర్ కు వ్యతిరేకంగా తాను చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ వెంటనే అమిత్ షా జాతి క్షమాపణలు చెప్పాలని, అలాగే, అమిత్ షాను పార్లమెంటు నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం లోబీసీ సంఘం నాయకులు ప్రముఖ న్యాయవాది ఆరేపల్లి వెంకటేశ్వర్లు, పోలంపల్లి రాధమ్మ, సైదాబి నియోజకవర్గం బి ఎస్ పి అధ్యక్షులు కె. వి రత్నం, నాయకులు చింతల రమణ, హెప్సిబా తదితరులు పాల్గొన్నారు.

## ఒరేయ్ ఆజాము పరిగెత్త రోయ్..

# పోలీస్ డ్రోన్లు వస్తున్నాయ్..!

**గుంతకల్లు డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి పోలీసులు డ్రోన్‌లను అస్త్రంగా వినియోగిస్తున్నారు.గుంతకల్లు పట్టణ శివారు





ప్రాంతాలపై ఫోకస్ పెట్టారు.తాజాగా పట్టణంలోని భీమా పార్క్, హనుమాన్ స్టేషన్ శివారు ప్రాంతాలలో పోలీస్ డ్రోన్లను చూసి పరుగులు పెట్టారు. డ్రోన్ కెమెరాల ద్వారా అసాంఘిక కార్యక్రమాలపై చర్యలు తీసుకోవడంలో భాగంగా డ్రోన్ కెమెరాలు ఉపయోగించి అసాంఘిక కార్యక్రమాలు ఏమైనా జరిగినవాటిని గుర్తించి వాటికి పాల్పడిన వ్యక్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు ఈ టెక్నాలజీని గుంతకల్లు పట్టణం పోలీసులు ఉపయోగిస్తున్నారు కావున గుంతకల్లు ప్రజలు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండవలసిందిగా కోరుతున్నామనీ ఒకటో పట్టణ సీఐ మనోహర్ తెలియజేశారు.డ్రోన్ టెక్నాలజీ ద్వారా కొంతమందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.

## ఫోరం ఫర్ ఆర్టిఐలోకీ నూతన సభ్యుల చేరిక

**సి.బెళగల్ డిసెంబర్ 20 సూర్య న్యూస్** మండలంలోని స్థానిక ఎన్టీఆర్ పార్కులో ఏర్పాటుచేసిన ఫోరం ఫర్ ఆర్టీఐ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప



పాల్గొని ఫోరం ఫర్ ఆర్టీఐలోకి నూతన సభ్యులను ఆహ్వానించారు. ఈ సమావేశంలో కొత్తగా చేరిన వారికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కొరకు బుక్లెట్లను పంపిణీ చేశారు, అలాగే వారికి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ అధ్యక్షుడు పరగొండ జోజి, సి. బెళగల్ మండల ఆర్టిఐ అధ్యక్షులు బుడ్డన్న, కోడుమూరు ఫోరం ఫర్ ఆర్టిఐ రిపోర్టర్ గా బండారు బడిశావ్, కోడుమూరు సెక్రటరీగా ఎండి శశిధర్ , ఫోరం ఫర్ ఆర్టీఐ యాక్టివ్ మెంబర్స్ గా దేవరాజు, తదితర ఆర్టీఐ సభ్యులు పాల్గొన్నారు.

## జనవరి 4,5,6 తేదీలలో జరగనున్న వ్యవసాయ కార్మిక సంఘం...

# రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయండి : పిల్లి రామకృష్ణ

**పశ్చిమగోదావరి డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** జిల్లా అభివృద్ధి వ్యవసాయరంగాభివృద్ధితో ముడిపడి ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ పిలుపు నిచ్చారు. స్థానిక అన్నేభవనంలో సంఘం రాష్ట్ర సమావేశాల కరపత్రలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. శివనాగరాణి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులతో పాటు వ్యవసాయ కార్మికులు జోడెద్దులాంటి వారన్నారు. వ్యవసాయ కార్మికులు వ్యవసాయ రంగంలో సంపద సృష్టించడంలో కీలకపాత్ర పోషిస్తున్న సంగతి అందరికి తెలిసిందేనన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికుల శ్రమవల్లే సామాన్యుని నుండి దేశప్రధాని వరకూ ఐదువేళ్ళు నోట్లోకి వెళ్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి సమావేశాలు అన్నపూర్ణగా పేరుగాంచిన ఏలూరు జిల్లా కేంద్రం అయిన ఏలూరులో జనవరి 4,5,6 తేదీల్లో జరగనున్నాయని తెలిపారు. ఈ సమావేశాలకు




రాష్ట్రవ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశాలకు ఉద్యోగ, కార్మిక రైతాంగ పోరాటాలు, భూపోరాటాలు, కూలి పోరాటాలకు మన జిల్లా ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఏలూరు నగరంలో జనవరిలో జరగనున్న వ్యవసాయ కార్మిక రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయడం కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, రైతాంగం అందరూ సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు తామా ముత్యాలమ్మ, జిల్లా కమిటీ సభ్యులు అందుగుల ప్రభాకర్, వై. సీత, జి. వెంకట్రావు, ఎస్.రాజశేఖర్ తదితరులు పాలొగొన్నారు.

## పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడిగా రాజారెడ్డి



**గోరంట్ల డిసెంబర్ 20 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడిగా వైస్ సర్పంచ్ రాజా రెడ్డి ను నియమిస్తూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆదినుంచి పార్టీ పటిష్టత కోసం ఆయన పనిచేశారు. గత ఎన్నికల్లో కూడా సొంత ఖర్చులతో మండల వ్యాప్తంగా తిరిగి తీవ్రంగా శ్రమించారు. జిల్లా అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్ సూచనలతో అధిష్టానం జిల్లా స్థాయి పదవిని అప్పజెప్పింది. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## టిఎన్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో....

# అన్నప్రసాద వితరణ

**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పరిధిలోని అలగడప గ్రామంలో స్థానిక సంఘ కాపరి సామెల్ మరియమ్మ దంపతులు, విజయరాణి పాస్టరమ్మ





సంఘ పెద్దల సహకారంతో సీయోను ప్రార్థన మందిరం లో గురువారం రాత్రి నిర్వహించిన గ్రాండ్ సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ఆరాధన కార్యక్రమనికి ఆలగడప గ్రామ వాసులైన టి ఎన్ ఆర్ తురక నాగరాజు బ్రదర్స్ ఆధ్వర్యంలో తమ అక్క సైదమ్మతో కేక్ కట్ చేపించడంతోపాటు తమ వంతుగా 250 మందికి అన్న ప్రసాద వితరణ చేసి తమ ఔదార్యం చాటుకున్నారు. ఆలగడప గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినప్పటికీ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని మేమున్నామంటూ తమ వంతుగా సహాయం చేస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మునీర్, గ్రామస్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన

# ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్

**తుగ్గలి డిసెంబర్20సూర్య న్యూస్** మండలంలోని పగిడిరాయి గ్రామంలో నిర్మించిన సిసి రోడ్లు మరియు గోకులం షెడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్.ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ లో సిమెంటు రోడ్ల పనులు ప్రారంభించి వాటిని పూర్తి చేశామని తెలిపారు. గ్రామాలలో ఇంటింటికి తాగునీటి కొలయిలు ఏర్పాటు చేస్తామని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోకపోవడంతో గ్రామాలు అభివృద్ధిలో వెనుకబడి పోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు నిధులను కేటాయించినట్లు ఆయన తెలిపారు.కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం సమాంతరంగా అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర ,మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఈశ్వర్ రెడ్డి ,మండల అధికారులు, నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలోని యాస్పిరేషనల్ మండలాల సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను

# నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు డిసెంబర్ 20 సూర్య న్యూస్** జిల్లాలోని యాస్పిరేషనల్ మండలాల సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



అధికారులను ఆదేశించారు.శుక్రవారం యాస్పిరేషనల్ బ్లాక్స్ అభివృద్ధి అంశంపై ఢిల్లీ నుండి నీతి ఆయోగ్ సీఈవో బి వి ఆర్ సుబ్రహ్మణ్యం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని హొళగుంద, మద్దికెర, చిప్పగిరి ( యాస్పిరేషనల్ బ్లాక్స్ ) మండలాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జలజీవన్ మిషన్ ద్వారా ఈ మండలాల్లో ఇంటింటికీ కుళాయిల ఏర్పాటుకు ప్రత్యేకంగా టెండర్ పిలిచి పనులు త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు. అలాగే స్వచ్ఛభారత్ మిషన్ క్రింద వ్యక్తిగత మరుగు దొడ్లు త్వరగా పూర్తిచేయాలని, అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.. భారత సంచార నిగం లిమిటెడ్ ద్వారా గ్రామ పంచాయతీ కార్యాలయాలకు ఇంటర్నెట్ సదుపాయాన్ని వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద గృహాలను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువులకు వ్యాధులు రాకుండా పశువులకు టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ని ఆదేశించారు. భూమి సారవంత పరీక్షలు మరియు పిఎం కిసాన్ లబ్ధిదారుల వివరాలను పిఎం కిసాన్ డాష్ బోర్డులో పొందుపరిచాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, టాయ్లెట్స్ ఏర్పాటు వివరాలను సంబంధిత వెబ్సైట్ నందు పొందుపరచాలని జిల్లా విద్యాశాఖ అధికారి ని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు మరియు ప్రజలకు రక్త పరీక్షలు,షుగర్ వ్యాధి పరీక్షలు, టీబి పరీక్షలు నిర్వహించి వివరాలను ఎన్సీడీ పోర్టల్ లో పొందుపరచాలని సంబంధిత వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి , జడ్పీ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఇన్చార్జ్ సి పి ఓ భారతి,ఎస్ ఈ ఆర్డబ్ల్యూఎస్ నాగేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, డిఈఓ శామ్యూల్ పాల్ ,లీడ్ డిస్టిక్ మేనేజర్ రామచంద్ర రావు, రాష్ట్రీయ స్వాస్థ్య కోఆర్డినేటర్ హేమలత , యాస్పిరేషనల్ బ్లాక్ కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో శనివారం 27 గ్రామాలలో


# రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**కర్నూలు డిసెంబర్ 20 సూర్య న్యూస్** జిల్లాలో శనివారం 27 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలం లోని కుర్నూరు గ్రామం, నందవరం మండలం లోనిపూలచింత గ్రామం, ఎమ్మిగనూరు మండలంలోని రాళ్లదొడ్డి గ్రామం, కోసిగి మండలంలోని ఆగశన్నూరు గ్రామం, మంత్రాలయం మండలంలోని కగళ్ళు గ్రామం, పెద్దకడబూరు మండలంలోని ముచ్చగేరి గ్రామం, ఆదోని మండలంలోని ఆరెకల్ గ్రామం, హొళగుంద మండలంలోని మార్లమడికి గ్రామం, కౌతాళం మండలంలోని కౌతాళం గ్రామం. కర్నూలు రెవెన్యూ డివిజన్లో ని ఓర్వకల్లు మండలంలోని వి కుంతలపాడు గ్రామం, కల్లూరు మండలం లోని చెట్లమల్లాపురము గ్రామం, వెల్దుర్తి మండలం లోని సర్పరాజుపురము గ్రామం, కోడుమూరు మండలంలోని ఎర్రగుడి గ్రామము,కర్నూలు రూరల్ లోని ర్యామట గ్రామం, గూడూరు మండలంలోని ఆర్ కనాపురము గ్రామం, సి బెళగల్ మండలంలోని పోలకల్లు గ్రామం,పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని పత్తికొండ మండలంలోని దూదేకొండ గ్రామం, తుగ్గలి మండలంలోని గుత్తి ఎర్రగుడి గ్రామము, క్రిష్ణగిరి మండలం లోని తొగర్చేడు గ్రామము, మదికెర మండలంలోని హంప గ్రామం,ఆలూరు మండలంలోని తుమ్మల బీడు గ్రామం, చిప్పగిరి మండలంలోని కుందన గుర్తి గ్రామము, ఆస్పరి మండలంలోని చొక్కనహళ్లి గ్రామం,హాళహర్వి మండలంలోని హాళహర్వి గ్రామం,మచ్చనూరు గ్రామము, దేవనకొండ మండలంలోని పి కోటకొండ గ్రామము, తిమ్మాపురం గ్రామము లో మొత్తము 27 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సులు

### ఆకస్మికంగా తనిఖీ గావించిన స్పెషల్ ఆఫీసర్ టి.అజయ్ కుమార్

**హొళగుంద డిసెంబర్ 20 సూర్య న్యూస్:** భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మండలాలలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు తహసిల్దారు సతీష్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని సమ్మతగేరి గ్రామంలో శుక్రవారం సర్పంచు తప్పేట శోభా రెడ్డి మరియు ఆమె తనయుడు కమ్మిరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గ్రామం మొత్తం మీద భూ సమస్యలకు సంబంధించి 16 అర్జీలు వచ్చాయని వీఆర్వో నాగరాజు తెలిపారు. అనంతరం సదస్సు సమయంలో తాలూకా స్పెషల్ అధికారి టి.అజయ్ కుమార్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -4 ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా గ్రామంలో ప్రధాన సమస్యలైన గ్రామానికి స్మశాన వాటిక, పొలాలకు రస్తా, తాగునీటి కోసం ఎస్ ఎస్ ట్యాంకు నిల్వ సామర్థ్యం పెంపు




తదితర సమస్యలను ఆయనకు గ్రామస్తులు సర్పంచు వినిపించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రత్యేక అధికారి సమస్యను పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,



నాయకులు సీతప్ప, రెవిన్యూ సిబ్బంది, సర్వేయర్లు, వీఆర్వో నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు...
# పరిష్కరించుకోవాలి

: సర్పంచ్ యండపల్లి

**గోపాలపురం డిసెంబర్ 20 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మీ భూమి మీ హక్కు రైతుల, సమస్యలు పరిష్కార మే ధ్యేయంగా కృషి చేస్తుందని గోపవరం గ్రామ సర్పంచ్ యండపల్లి



శేఖర్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని సగ్గొండ గ్రామపంచాయతీ సచివా లయం వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మీ భూమి మీ హక్కు, కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం, అభినందనీయమన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు భూమి హక్కు, పేరు మార్పు సమస్యలు, భూవిస్తరణములో తేడాలు, , మ్యూటేషన్, తదితర వినతి పత్రాల ద్వారా అందించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కే అజయ్ బాబు, రెవెన్యూ సిబ్బంది రైతులు గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను
# మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి:బిఎస్పీ


**హిందూపురం డిసెంబర్ 20సూర్య న్యూస్ :** పార్లమెంటరీ సమావేశంలో షాడో హెూం మంత్రి అమిత్ షా బాబాసాహేబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవహేళన చేస్తూ,అవమాన



పరచినమంత్రి ని బర్తరాఫ్ చేయాలి అని బిఎస్పీ హిందూపురం నియోజకవర్గం శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమం శు క్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కోశాధికారి హరికుమార్, నియోజకవర్గ అధ్యక్షులు నాజీమ్ భాష లు మాట్లాడుతూభారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి పార్లమెంట్లో అడుగు పెట్టిన అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పేరు ఉచ్చరించడాన్ని జీర్ణించుకోలేని అమిత్ షా సిగ్గు లేకుండా ఈలాంటి మాటలు మాట్లాడడం హేమమైన చర్య ,భారత రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవ ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్ షా ని వెంటనే పార్టీ నుండి బహిష్కరించాలి, మరియు హెూం మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అమిత్ షా పై దేశద్రోహం కింద కేసు పెట్టి భారత ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయాలని , ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని, డిమాండ్ చేయడమైనది. భారత రాజ్యాంగ అంబేద్కర్ చేత వ్రాయనీయకుండా అనాడే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓడగొట్టి అంబేద్కర్ ను అవమాన పరచిన సందర్భాలు అనేకంగా ఉన్నాయని,ఇప్పుడు బిజెపి భారత రాజ్యాంగా న్ని నిర్వీర్యం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు బిజెపి, ఆర్ ఎస్ ఎస్ లు కుట్ర లు చేయడాన్ని బిఎస్పీ చిత్తు చేస్తూ.. చేపట్టిన ఆందోళన కార్యక్రమం లో బిఎస్పీ నాయకులు కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు దాసరి ఈశ్వరయ్య, శ్రీనివాసులు మౌలాలి, చిరంజీవి, నరసింహప్ప, బాబు, క్రిష్టప్ప, ఫక్రుద్దీన్ సాబ్, రామాంజి, తిరుమలేష్, హుస్సేన్, అనిల్, ఆదినారాయణ, గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులు ఆశీర్వదించిన..
# మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేందర్ గౌడ్

**పామిడి డిసెంబర్ 20 సూర్య న్యూస్** గుంతకల్ నియోజకవర్గం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు శ్రీనివాస్ రెడ్డి కుమారుడు పెళ్లికి రావాలని



ఆహ్వానించగా అందులో భాగంగానే శుక్రవారం పామిడి పట్టణంలో ఉన్నటువంటి కోగ టం ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్నటువంటి పెళ్లికి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు అనంతరం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు మాజీ శాసనసభ్యుడు ఆర్ జితేందర్ గౌడ్ మాట్లాడుతూ నాకెందుకు ధన్యవాదాలు నేను మనమందరం ఒకే కుటుంబ సభ్యులు ఇక్కడికి రావడం నా బాధ్యత అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ గుత్తి మాజీ ఎంపీపీ వీరభద్రయ్య రంగా మస్తాన్ గాదులింగ తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాలలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు

**మహబూబాబాద్ డిసెంబర్ 20 సూర్య న్యూస్:** బయ్యారం మండలం రామచంద్రపురం ఉమ్మడి గ్రామపంచాయతీ నందు మాజీ ఎంపీటీసీ లు గుగులోత్ మంగీలాల్,ఎంపీటీసీ గట్ల




లక్ష్మి,మాజీ ఉప సర్పంచ్ తొట్టి కృష్ణ,కరుణ,గట్ల గణేష్ మండల ప్రధాన కార్యదర్శి, బిగ్ టివి ఆధ్వర్యంలో శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ సౌజన్యంతో రామచంద్రపురం గ్రామపంచాయతీ నందు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యూరు సురేష్, సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్ ధరావత్ రెడ్డి నాయక్, స్పెషల్ అధికారి అఖిల, పంచాయతీ సెక్రెటరీ రామస్వామి, ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్ మాలోత్ హర్షిత్ నాయక్ పాల్గొన్నారు. ఈ మెగా ఉచిత మెడికల్ క్యాంపు ను ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్, డాక్టర్ వీరన్న దంత వైద్యశాల, మెగామాటిక్స్ డయాగ్నొస్టిక్ యజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. రామచంద్రాపురం ఉమ్మడి గ్రామపంచాయతీ 300 మంది ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు, అదే విధంగా మిగతా నొప్పులకు, వ్యాధులకు 180 మంది చూపించి మందులు తీసుకోవడం జరిగింది. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు 100 మంది పరీక్షలు చేయించి మందులు పంపిణీ చేశారు. రామచంద్రపురం గ్రామపంచాయతీ నందు ఉచిత మెగా మెడికల్ వైద్య శిబిరంలో స్పెషల్ ఆఫీసర్ అఖిల, డాక్టర్ హర్షిత్ నాయక్ మాలోత్, శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ నేత్ర వైద్య సహాయకులు అంగోత్ అఖిల్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ రామస్వామి, బిగ్ టివి ప్రతినిధులు యశ్వంత్, వీరేందర్, నరసింహారావు, శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజర్ బాలు నాయక్, పిఆర్ఓ భూక్యా మోహన్ నాయక్, క్యాంపు కోఆర్డినేటర్ వాంకుడోత్ రమేష్ పవర్, రాజశేఖర్, దంత వైద్యశాల డాక్టర్ వీరన్న, పిఆర్ఓ కందిపటి సతీష్, మెగా మాట్రిక్స్ డాక్టర్ బి.చందర్, నవీన్ నాయక్, యశ్వంత్, రామచంద్రపురం గ్రామ ఏఎన్ఎమ్ సుజాత, భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్స్ అన్నపూర్ణ, కౌసల్య, అంజమ్మ, సాల్లీ, భద్రమ్మ, ఈసం అనసూర్య,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థినులకు మానసికోల్లాసం : సౌమ్య

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 20 సూర్య న్యూస్** నందిగామ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి హాజరయ్యారు. వీరు తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించి తదుపరి క్రీడా జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు.ఈ క్రమంలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూయువత భవిష్యత్తు అంతా డీప్ టెక్నాలజీ, కృత్రిమ మేధ (ఏఐ) లాంటి నూతన సాంకేతికతల పైనే ఆధారపడి ఉందన్నారు. హైదరాబాద్లో ఐటీని ప్రమోట్ చేసేందుకు సీఎం చంద్రబాబు హైటెక్ సిటీ నిర్మించారు. ప్రస్తుతం డీప్ టెక్నాలజీతో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు. అభివృద్ధి పట్ల చంద్రబాబుకు ఉన్న విజన్ అనతికాలంలోనే రాష్ట్రాన్ని ప్రగతిపథంలో దూసుకు పోయేలా చేస్తుందన్నారు.నిత్యం ప్రజల కోసం, భావితరాల కోసం ఓ యోధుడిలా పని చేయడం చంద్రబాబు విధానం. అయిదేళ్ల పదవి కాలంలో ఏమి చేస్తాంలే అన్నట్టు అప్పటి ముఖ్యమంత్రి విధానాలు ఉండేవి. కానీ చంద్రబాబు మాత్రం 20 ఏళ్ల కాలానికి దర్శనికత చూపారు. 1998లో విజన్ 2020 అంటే అప్పటి ప్రతిపక్ష నాయకులు హేళన చేశారు. కానీ దాని ఫలితాలు ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలూ అనుభవిస్తున్నారు. దేశంలో విజన్ కార్యక్రమాలకు నాంది పలికింది చంద్రబాబు. గత అయిదేళ్లపాటు వైసీపీ అరాచకాలతో, అక్రమాలతో రాష్ట్రాన్ని నాశనం చేస్తే, గాడి





తప్పిన రాష్ట్రానికి ఊపిరి పోయడానికి సీఎం చంద్రబాబు విజన్ -2047ని తీసుకొచ్చారు అని గుర్తు చేశారు. అబ్దుల్ కలాం 2002 నుంచి 2007 వరకు దేశానికి 11వ రాష్ట్రపతిగా ఉన్నారు. తన పదవీకాలంలో ఆయన విద్యార్థులు, యువతపై తనకున్న ప్రేమ, ఆప్యాయతలను వివిధ కార్యక్రమాల్లో వ్యక్తం చేశారు. కలాం అందించిన స్ఫూర్తిదాయకమైన మాటలు ఇప్పటికీ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. థామస్ ఆల్వా ఎడిసన్ చెప్పిన ప్రకారం ఆయనకు విజయం సాధించాలన్నా బలమైన కోరిక మాత్రమే కాదు, కష్టపడే తత్వం కూడా ఉంది. అందుకే ఆయన చివరకు విజయం సాధించి బల్బును కనిపెట్టాడు. మన ఇంటిలో ఇప్పుడు చీకట్లో వెలుగులువిరజిమ్ముతు న్నాయంటే ఆయనే కారణం. అదే విధంగా పోటీలలో గెలుపోటములు సహజమని వైఫల్యమే జీవితానికి కావలసిన పాఠాలను నేర్పిస్తుందని, గొప్ప విజయాలకు బాట వేసేది కూడా వైఫల్యాలే అని, విఫలం చెందిన వ్యక్తికే విజయం ఎంత గొప్పదో, దాన్ని సాధించడం ఎంత కష్టమో అర్థమవుతుందన్నారు.కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని చేసిన పనులే చెబుతామని స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ కళాశాలకు రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని, శంకుస్థాపన చేస్తామని స్పష్టం చేశారు. కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ముందుకొచ్చిన దాతలకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, సిబ్బంది, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న
# ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 20 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో ఆలూరు పట్టణంలోని సెయింట్ జోన్స్ పాఠశాల నందు ఏర్పాటుచేసిన ముందస్తు క్రిస్మస్ వేడుకలలో ఆలూరు తాలూకా ఎమ్మెల్యే విరుపాక్షి పాల్గొన్నారు.ముందస్తు క్రిస్మస్ వేడుకలు





ఆలూరు యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విరుపాక్షి మరియు వక్తలు ఆదోని మహిమ చర్చ్ వ్యవస్థాపకులు రవి ప్రకాష్ లు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రేమను తెలియపరచి మను షులు శాంతియుతంగా సన్మార్గంలో నడిపేందుకు యేసు క్రీస్తు జన్మించాడని, అలాంటి యేసు పుట్టినరోజు పండుగను దేశం మొత్తం కాకుండా ప్ర పంచం మొత్తం జరుపుకోవటం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు.అలాంటి జీసస్ ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరపటం పండుగ విశిష్టతను తెలియజేస్తుందన్నారు.అలాగే ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ సోదరులు మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారుఈ వేడుకలలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఆనంద్ రాజ్ తాలూకా అధ్యక్ష కార్యదర్శి లు మారెన్న పాల్, శ్యాంబాబు ,ఉపాధ్యక్షులు బెనోహర్ బాబు, సహాయ కార్యదర్శి విజయ్ కుమార్ కోశాధికారి ఏసన్న ఫాదర్ జ్ఞాన ప్రకాష్ టిడిపి జిల్లా నాయకులు బెంగళూరు కిషోర్ ఎంపీపీ రంగమ్మ తనయుడు వీరేష్ సంఘ పెద్దలు జాన్, రాజన్న, రాజశేఖర్ ,బాబు, పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో సత్య షోరూం ప్రారంభం

**ప్రారంభోత్సవ ఆఫర్లను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి**



**ప్రొద్దుటూరు డిసెంబర్ 20 సూర్య న్యూస్** స్థానిక పట్టణం లోని మైదుకూరు రోడ్డులో చాంద్ హాల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సత్య షోరూం శుక్రవారం షోరూం బిల్డింగ్ ఓనర్ వెంకటలక్ష్మి చేతుల మీదుగా



ప్రారంభమైంది. అనంతరం ఆమె జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సత్య ప్రొడక్ట్ మేనేజర్ లహిత మాట్లాడుతూ సత్య షాపింగ్ మాల్ తమిళనాడు లో దాదాపు 240 షోరూమ్ లు వున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో 43వ షోరూం ప్రొద్దుటూరు లో ప్రారంభమైందని వివరించారు. తమ వద్ద ప్రారంభోత్సవ ఆఫర్ క్రింద ఖచ్చితమైన బహుమతి వుందని తెలిపారు. వినియోగదారులకు మొబైల్ ఫోన్లు, టివి లు, ఫ్రిజ్ లు, ఏసీలు, వాషింగ్ మిషన్లు, మిక్సర్, గ్రైండర్, ఐరన్ బాక్స్ లు ఆన్లైన్ కన్నా తక్కువ ధరలకు లభిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో షోరూం మేనేజర్ సెంథల్, సత్యరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారుల్లో వేగాన్ని నియంత్రించేలా తగిన చర్యలు చేపట్టాలి

**నేషనల్ హై వే అధికారులు ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటాం : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు డిసెంబరు 20 సూర్య న్యూస్** రహదారుల్లో అధిక వేగంతో వెళ్లడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వేగ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మధ్య రహదారి ప్రమాదాలు ఎక్కువ అయ్యాయని, ముఖ్యంగా కర్ణాటక సరిహద్దుల్లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.. నవంబరు నెలలో 57 ప్రమాదాలు జరుగగా, అందులో 34 మంది చనిపోయారని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు..రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అధిక వేగం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, నందవరం మండలం, ధర్మాపురం గ్రామం వద్ద ఓవర్టేక్ వల్ల కార్, ఆటో ఢీకొనడం వల్ల ముగ్గురు చనిపోయారని, అదే రహదారిలో (ఎన్హెచ్-167) ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొనడం వల్ల ముగ్గురు చనిపోవడం జరిగిందని పోలీసు అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు..ఆ ప్రాంతాన్ని పోలీస్, నేషనల్ హై వే అధికారులు పరిశీలించి వెంటనే ప్రమాదాల నివారణకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. రోడ్డు సరిగ్గా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని, త్వరితగతిన రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, గుంతలను పూడ్చాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ ఎస్ఈని ఆదేశించారు. జిల్లాలోని పలు రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్లకు సంబంధించి ప్రమాదాల నివారణకు ఆయా శాఖలు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆర్ అండ్ బి రోడ్లకు సంబంధించిన బ్లాక్ స్పాట్ లలో కొన్ని చోట్ల స్పీడ్ బ్రేకర్స్, సోలార్ బ్లింకర్స్ ఏర్పాటు చేస్తామని ఆర్ అండ్ బి ఎస్ ఈ తెలిపారు..అవసరమైతే డిఎంఎఫ్ నుండి నిధులు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి సైన్ బోర్డ్స్ తదితర చర్యలు తీసుకోవాలని పోలీస్





అధికారులకు సూచించారు. సంతోష్ నగర్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ సమీపంలో ఓపెనింగ్స్, రెయిలింగ్ ఎత్తు తక్కువగా ఉండడం వల్ల గత 15 రోజుల్లోనే ముగ్గురు చనిపోయారని ట్రాఫిక్ పోలీసు అధికారి జిల్లా కలెక్టర్ కు వివరించారు..ఈ సందర్భంగా %చీఎ% 44 ప్రాజెక్ట్ డైరెక్టర్ సమావేశానికి హాజరు కాకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. మూడున్నర ఫీట్ ఎత్తుతో రెయిలింగ్ వేయాల్సి ఉండగా కేవలం ఒకటిన్నర ఫీట్ తో రెయిలింగ్ ఎందుకు వేశారని జిల్లా కలెక్టర్ ఎన్హెచ్ 44 అధికారులను ప్రశ్నించారు.. అంతేకాకుండా నెలకు ఒక్కసారి జరిగే రోడ్డు సేఫ్టీ సమావేశాలకు రాకపోతే ఎలా అని కలెక్టర్ ఆగ్రహించారు..మనుషులు చనిపోతుంటే నివారణ చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తే ఎలా అని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు..రోడ్ సేఫ్టీ సమావేశాలకు పిడిలు హాజరు కావడం లేదని ఉన్నతాధికారులకు డిఓ లెటర్ సిద్ధం చేయాలని కలెక్టర్ డిటిసిని ఆదేశించారు. వెంటనే కొత్త రెయిలింగ్ ను ఏర్పాటు చేయాలని, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఆలస్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర సైడ్ బ్రిడ్జి పనులు, అప్రోచ్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ రోడ్ ఏర్పాటుకు సర్వే చేసి తగిన ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డు వల్ల నగరంలో ట్రాఫిక్ పూర్తిగా తగ్గే అవకాశం ఉంటుందన్నారు. బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఫ్రీ లెఫ్ట్ ఇవ్వడానికి సంబంధించి అవసరమైన స్థలం కోసం బెటాలియన్ కమాండర్ తో మాట్లాడతామని కలెక్టర్ తెలిపారు.. బస్ స్టాండ్ నుండి బెంగళూరు రోడ్డు వైపు ఫ్రీ లెఫ్ట్ కు సంబంధించి ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయాలని మున్సిపల్ కమీషనర్, ఎన్హెచ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాజ్ విహార్ కూడలిలో ఆర్ అండ్ బీ ఆఫీస్ ముందు ఉన్న ట్రాన్స్ఫార్మర్ తొలగించి వారి కార్యాలయంలోనే ఏర్పాటు చేసుకునేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.నంద్యాల, నందికొట్కూరు, కడప వైపు వెళ్లే బస్సుల్లో కొన్ని బస్సులను రాజ్ విహార్ సర్కిల్ డిపో నుండి నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా బస్టాండ్ వద్ద రద్దీ తగ్గే అవకాశం ఉంటుందన్నారు. నగరంలో సిసి కెమెరాలు ఏర్పాటుపై మున్సిపల్ కమీషనర్ వివరణ ఇస్తూ ఇప్పటికే 134 కెమెరాలు 6, 8 మెగాపిక్సెల్ తో ఏర్పాటు చేశామని, ఇంకా 22 త్వరలో ఏర్పాటు చేయనున్నామని కలెక్టర్ కు వివరించారు.సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డిటిసి శాంతకుమారి, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఆర్టిఓ లాల్ సింగ్ చౌహాన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### వివేకా పీఏ కృష్ణారెడ్డి కేసులో...

## సాక్షులు విచారించిన డీఎస్పీ

**పులివెందుల డిసెంబర్ 20 సూర్య న్యూస్:** వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ అధికారి రామ్ సింగ్ బెదిరిస్తున్నారని గత సంవత్సరం వైఎస్ సునీత రెడ్డి, భర్త రాజశేఖర్ రెడ్డి, సీబీఐ అధికారి రామ్ సింగ్ లపై వివేకా పీఏ కృష్ణారెడ్డి ప్రైవేట్ కేసు వేసిన విషయం విధితమే. ఈ కేసులో సాక్షులను విచారించి వీడియో రికార్డ్ చేయాలన్న ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ గత నెల రోజుల కిందట కృష్ణారెడ్డిని విచారించడం జరిగింది. ఈ కేసులో సాక్షులుగా ఉన్న వారికి 160 సెక్షన్ కింద విచారణకు రావాలని పులివెందుల పోలీసులు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం ఉదయం పులివెందుల డీఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరైన, సాక్షులు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వేంపల్లి జెడ్పిటిసి రవికుమార్ రెడ్డిలను డీఎస్పీ మురళి నాయక్ విచారించారు.



### జేఎన్టీయూ కళాశాలలో...

## జాతీయ సదస్సు ఆశ్రయ్ 2కే ప్రారంభం

**పులివెందుల డిసెంబర్20 సూర్య న్యూస్:** పులివెందుల పట్టణంలోని స్థానిక జేఎన్టీయూఏసీఈపి నందు రెండు రోజుల జాతీయ సదస్సు ఆశ్రయ్ 2కే 24–25 ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ విద్యార్థులకు సదస్సు యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగినది, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే శేష మహేశ్వరమ్మ సివిల్ విభాగం నందు గల విజ్ఞానం మరియు సాంకేతికను ఎలా పెంపొందించుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు 200 విద్యార్థులు హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమంలో 3డి మ్యాక్స్ – ఆటో కాడ్ మీద విద్యార్థులకు రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.సూర్యనారాయణ రెడ్డి, పేపర్ ప్రజెంటేషన్ అతిథిగా ఎస్ వి వి ప్రసాద్, ఏఐటిఎస్ రాజంపేట, సదస్సు ఇంచార్జ్ ఎన్.మురళీమోహన్, సివిల్ విభాగ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పల్లె పండుగ కార్యక్రమంతో పల్లె ప్రగతికి బాటలు

### నూతన సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం



**చల్లపల్లి డిసెంబర్ 20సూర్య న్యూస్ :** పల్లె పండుగ కార్యక్రమం పల్లె ప్రగతికి బాటలు వేస్తోందని సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. శుక్రవారం చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీలో గురుకుల పాఠశాల సమీపంలో ఉపాధి పథకం నిధులు రూ. 7.10 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సహకారంతో విస్తృత స్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈఈ బొప్పన శ్రీనివాసు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ కొండేటి భవానీ సాయి పాల్గొన్నారు.


## భూముల రీ - సర్వే కొనసాగింపు..!



**కర్నూలు బ్యూరో డిసెంబర్ 20 సూర్య న్యూస్:** గత వైకాపా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెచ్చిన భూముల రీ సర్వేను టిడిపి కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ సమాచారం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీ– సర్వేను ప్రభుత్వం కొనసాగించనుంది.మండలానికి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని భూములు రీ సర్వే చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు సంబందించి సర్వే టీమ్‌లను ఆయా జిల్లా కలెక్టర్లు నియమించనున్నారు.ఎంపిక చేసిన గ్రామంలో 200నుంచి 250 ఎకరాలను తొలుత సర్వే చేయాలని , రోజుకు 20 ఎకరాల వంతున రీ – సర్వే పూర్తి చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లు, తహశీల్దార్లను ప్రభుత్వం ఆదేశించింది.

### సంద్ర ఉపేందర్ కుటుంబానికి....

## పిఆర్‌టియు సంఘం ఆర్థిక సహాయం




**మహబూబాబాద్ డిసెంబర్ 20 సూర్య న్యూస్:** పిఆర్ టియు టిఎస్ సంఘం దంతాలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంద్ర ఉపేందర్ టీచర్ కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ సంఘం బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్,దంతాలపల్లి మండల శాఖ అధ్యక్షులు రాగిరి చంద్రశేఖర్, పిఆర్‌టియుటిఎస్ ప్రధాన కార్యదర్శి, గోడిశాల రఘు,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బి.మహేందర్ రెడ్డి,సంఘం బాధ్యులు కీర్తి రాంబాబు, గుగులోత్ రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ గా పి.ఆర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల టౌన్ డిసెంబర్ 20 సూర్య న్యూస్** నంద్యాల స్థానిక ఎస్పీజీ గ్రౌండ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన పిఆర్ ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ప్రభాకర్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని నూతన హంగులతో , మరి ఎన్నో వెరైటీ లతో ఏర్పాటుచేసిన పి ఆర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఎస్పిజి గ్రౌండ్ ఆవరణంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని . భారీ బహుబలి సెట్టింగ్ తో హైదరాబాద్ కి వెళ్లవలసిన అవసరం లేకుండా నంద్యాల లోనే ఏర్పాటు చేయడం జరిగిందని చిన్నపిల్లలు పెద్దలు అందరూ ఆహ్లాదకరంగా ఆడుకునే వస్తువులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని . ఈ అవకాశాన్ని నంద్యాల పట్టణ ప్రజలు మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో దేవనగర్ ప్రభాకర్ , కొండా రెడ్డి , ఉప్పరి సురేష్ , జోసఫ్ , ఎబినేజర్ , దీపక్ రెడ్డి , సుబ్బు , నవీన్ , గోవింద నాయుడు , బుగ్గ రాముడు , పృధ్వీరాజ్ యాదవ్ , గుల్లి , కాజా , వేణు , కరీం , గని , గుప్తా , రాజా తదితరులు పాల్గొన్నారు.





### పేదల పట్ల నిరంతరాయంగా సేవలందిస్తున్న

## ఈఎంసీ ఫౌండేషన్

**దుత్తలూరు డిసెంబర్ 20 సూర్య న్యూస్** గత కొద్ది సంవత్సరాలుగా పేదల పట్ల ఎనలేని సేవలు అందిస్తూ, పేదల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిరంతరం ముందుకు సాగుతూ, ఈరోజు ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్, సంగం మండలం తరుణవాయి గ్రామంలో మరియు మినగల్లు బుచ్చిరెడ్డిపాలెం మండలం, పెనుబల్లి కలిగిరి మండలం, కొండారెడ్డి పాలెం దూబగుంట మరియు గిరిజన కాలనీ నందు నివసిస్తున్నటువంటి చర్చి విశ్వాసులకు ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పేదలకు చీరలు, దుప్పట్లు మరియు నూతన సంవత్సరం క్యాలెండర్లు పంపిణీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా వివరాల్లోకి వెళితే పాస్టర్ జాన్ పాల్, పాస్టర్ సీమోను, పాస్టర్ భాస్కర్, పాస్టర్ రాజు క్రిస్మస్ పండుగ మరియు చలి తీవ్రతను బట్టి దుప్పట్లు, చీరలు పంపిణీ చేయాలని ఈఎంసీ ఫౌండేషన్ వారికి తెలియజేయగా వెంటనే వారు స్పందించి వారి కోరిక మేరకు చీరలు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తున్నామని అన్నారు . కార్యక్రమంలో పాస్టర్ జాషువా డానియల్, బ్రదర్ డాన్స్ బాబు, బ్రదర్ రవి పాల్గొన్నారు.



### ఆల్ ఇండియా పోలీస్ టెన్నిస్ ప్లేయర్స్‌ను

## అభినందించిన రాష్ట్ర డిజిపి

**మచిలీపట్నం డిసెంబర్ 20సూర్య న్యూస్ :** 25వ ఆల్ ఇండియా పోలీస్ లాన్ టెన్నిస్ ఛాంపియన్షిప్ – 2024 లో పాల్గొన్న పోలీసు అధికారులను మరియు కృష్ణా జిల్లా ఎఆర్ అడిషనల్ ఎస్పీ గా విధు లు నిర్వహిస్తున్న, రన్నర ప్‌గా నిలిచిన ఏఆర్ అడి షనల్ ఎస్పీ బి. సత్యనా రాయణ ని రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమల రావు, మరియు ఐజీపీ స్పోర్ట్స్ కేవీ మోహనరావు డీజీపీ కార్యాలయంలో అభినందించారు.కృష్ణాజిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ బి. సత్యనారాయణ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) వారు బెంగళూరులో నవంబర్ 26 నుండి 30 వరకు నిర్వహించిన 25వ ఆల్ ఇండియా పోలీస్ లాన్ టెన్నిస్ ఛాంపియన్షిప్ – 2024 లో వెటరన్ డబుల్స్ విభాగంలో రన్నరప్‌గా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఐపిఎస్ ఆయనను గూర్చి మాట్లాడుతూ పోలీసు శాఖలో సేవలను అందించడంతో పాటు క్రీడా రంగంలో రాణించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.




## మధ్యంతర భృతి ప్రకటించాలి-ఎస్‌టియు

**రాయదుర్గం డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయుల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన నూతన కూటమి ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి! ఆలస్యం, అలసత్వం లేకుండా 12వ పిఆర్సీకి సంబంధించిన మధ్యంతర భృతిని, ఐ ఆర్ ప్రకటించాలని ఎస్.టి.యు జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. నేడు డి హీరో హల్ మండలం సమస్యల సేకరణ– సభ్యత్వ నమోదు... కార్యక్రమంలో సోమలాపురం, మురిడి, కళ్లెం, అనుమాపురము, పులకుర్తి, గుడిసెలపల్లి కొత్తగూడెం కడిగిలి తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు చేయడం జరిగినది. ఇందులో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా 12వ పిఆర్సీలో భాగంగా మధ్యంతర భృతిని ప్రకటించి గత పిఆర్సీకి సంబంధించిన బకాయిలను, పెండింగ్ లో ఉన్న డిఏ బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ఏపీ జి ఎల్ ఐ, ఫైనల్ పేమెంట్లు, మెచ్యూర్ అయిన బాండ్ల పేమెంట్లు చెల్లించాలని కోరారు. అలాగే పురపాలక ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు, జి.పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలని అనంతపురం జిల్లాలో ఆగిపోయిన ఇంగ్లీష్ పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కె.జి.బి.వి ఉపాధ్యాయినులకు ఎం.టి.ఎస్ అమలు చేస్తు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న జీవో.117 రద్దు చేయాలని, 3,4,5 తరగతుల విలీనాన్ని రద్దు చేసి ప్రతి తరగతికి ఉపాధ్యాయుడిని కేటాయించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమం కొనసాగించాలని కోరారు. ఉపాధ్యాయులకు పనిభారం తగ్గించాలని కోరారు. అలాగే పాఠశాలల సమాచారం పంపడానికి వీలుగా ఉన్నత పాఠశాలలకు, స్కూల్ కాంప్లెక్స్ కు డిజిటల్ అసిస్టెంట్ ను కేటాయించాలని కోరారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలని కోరారు.1998,2008 డీఎస్సీ ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులకు 62 సం??ల పదవీవిరమణ నేను వయస్సు, రెగ్యులర్ ప్రాతిపదికన నియామకం చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. విద్యారంగ, ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో డి హీరో హల్ మండలం రాష్ట్ర కౌన్సిలర్ రంగనాథ్ ఎస్ టి యు, బాధ్యులు వీరభద్రుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏపీఎన్జీజీవో మెంబర్షిప్ ప్రారంభం

**తాళ్లపూడి/గోపాలపురం డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** గోపాలపురం పంచాయితీ కార్యాలయం లో ఏపీఎన్జీజీవో సాదారణ కార్యవర్గ మీటింగ్ జరిగినది ఈరోజు నుండి



మెంబర్షిప్ ప్రారంభమైనది అని తాలూకా ప్రెసిడెంట్ జోడాల వేంకటేశ్వర రావు అన్నారు మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ఉద్యోగుల సమస్యల పై మాట్లాడే సత్తా ఉన్న ఏకైక సంఘం ఏదైనా ఉంది అంటే అది ఎపిఎన్జిజిఓ సంఘానికే అని ఉద్యోగులు మీ సమస్యలతో సంఘాన్ని కలవమని కోరారు. మెంబర్షిప్ తీసుకుంటున్నాము అని గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు అందరూ మెంబెర్స్ గా సభ్యత్వం తీసుకొని సంఘం అభివృద్ధిలో అందరూ కృషి చేయాలని కోరారు .ఈ సమావేశం లో సెక్రటరీ వెంకట రమణ విమెన్ వింగ్ చైర్మన్ జి.వి.లక్ష్మి, సంయుక్త అధ్యక్షులు వీర్రాజు పంచాయితీ సెక్రటరీ అనురాధ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు .

### రామళ్లకోట మాదిగలపై కులవివక్షత అంటరానితనంతో దాడి చేసిన

# నిందితులపై కేసు నమోదు చేయాలి

**ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** జిల్లా లోని వెల్దుర్తి మండలం రామళ్లకోట గ్రామంలో ఈనెల 13వ తేదీన రాత్రి మాదిగ ప్రసాద్ అనిల్ ఇద్దరు కలిసి వారి ఇంటి నుండి బస్టాండ్ అంగడి వరకు దిగువపేట కాలనీ నందు సిసి రోడ్డు మీద మోటార్ సైకిల్ పై పోతున్న నలుగురు బీసీ వ్యక్తులు సీసీ రోడ్డు వేసి రెండు రోజులు కాలేదు మీరు సిసి రోడ్డు మీద వస్తారా అంటూ కులం పేరుతో దూషిస్తూ ఉద్దేశపూర్వకంగా పథకం ప్రకారం కుట్ర పన్ని దౌర్జన్యంతో కట్టెలు ఇనుప రాడ్లు తో విచక్షణ రహితంగా దాడి చేసి దళితులను గాయపరిచారు. గాయపడిన దళితులు ఎందుకు కొడుతున్నారని అడిగితే మాకు ఎదురు చెప్తారా మిమ్మల్ని గ్రామం నుండి బహిష్కరిస్తాం, చంపేస్తాం ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని దాడి చేశారు. ఈ దాడిలో నిందితులు కొడుతున్న దెబ్బలకు తట్టుకోలేక కేకలు వేస్తే అక్కడే ఉన్న కొంతమంది విడిపించారు. ఇలా ఉద్దేశపూర్వకంగా దళిత యువకులపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు బనాయించి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని బొందిమడుగుల రమేష్ మాదిగ అన్నారు. దళితులపై దాడులు చేసిన వారిపై వెల్దుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అయితే న్యాయం చేస్తామని పోలీసులు తెలిపారు. తప్ప ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. ఇప్పటికైనా పత్తికొండ డిఎస్పి కర్నూల్ ఎస్పీ, డిఐజి స్పందించి మాదిగలపై ఉద్దేశపూర్వకంగా పథకం ప్రకారం కుట్ర పన్ని దౌర్జన్యంతో గ్రామ బహిష్కరణ చేస్తాం చంపుతామని బెదిరించి దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు గిడ్డయ్య మాదిగ,కర్నూలు జిల్లా కార్యదర్శి మద్దిలేటి మాదిగ,వెల్దుర్తి మండలం అధ్యక్షుడు మద్దిలేటి మాదిగ,వెల్దుర్తి మండలం ప్రధాన కార్యదర్శి రమణ మాదిగ,తుగ్గలి మండలం కార్యదర్శి ప్రకాష్ మాదిగ ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు ఏసోబు మాదిగ రామళ్లకోట గ్రామస్తులు వెంకటేశ్వర్లు ప్రసాద్ సామెల్ తదితరులు పాల్గొన్నారు.




EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**రుద్రవరం డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూరుద్రవరం మండల గ్రామ ప్రజలకు మరియు ఆల్ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు తెలియజేయడం ఏమనగా నేడు 21 వ తేదీన మూడవ శనివారం కనుక సబ్ స్టేషన్ షట్ డౌన్ కలదు ఉదయం 09-00 గంటల నుండి సాయంత్రం 04-00 గంటల వరకు సప్లై ఉండదు కావున ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది. అలాగే త్రీ ఫేస్ సప్లై టైంని కూడా చేంజ్ చేయడం జరిగినది.టైం03-00 టు 09-00 :- 06-00 గంటలు మిగిలిన మూడు గంటల త్రీ ఫేస్ సప్లై షట్ డౌన్ పూర్తి అయిపోయిన తరువాత సప్లై ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున వినియోగదారులు రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# పొంచి ఉన్న ప్రమాదం

**అప్పనపల్లి గ్రామ సమీపంలో కోతకు గురైన 19 వ ఉపకాలవ.**



**రుద్రవరం డిసెంబర్ 20 సూర్య న్యూస్** మండలంలోని అప్పనపల్లి గ్రామ సమీపంలో ఉన్న 19వ ఉప కాలువ పై ప్రమాదం పొంచి ఉంది. ఈ ఏడాది భారీ వర్షాలు కారణంగా తెలుగంగ ప్రధాన కాలువకు నీటి ప్రవాహము ఉధృతంగా ప్రవహించడంతో అప్పనపల్లె సమీపంలో 19వ ఉప కాలువ కోతకు గురైంది. దీంతో అప్పనపల్లి నుంచి రైతులు పంట పొలాలు సాగు చేసుకోవడానికి పొలం పనులు నిమిత్తం కాలువ పైనుంచే వెళ్లాల్సి ఉంది. ఈ సమయంలో ఉప కాలవ కోతకు గురి కావడంతో అక్కడ ప్రమాదము జరిగి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో రైతులు ప్రజలు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.కోతకు గురైన కాలువను వెంటనే అధికారులు మరమ్మతులు చేపట్టాలని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజారోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యే మద్దిపాటి**

**గోపాలపురం డిసెంబర్ 20 సూర్య న్యూస్:** ప్రజా ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు అన్నారు. శుక్రవారం



మండలంలోని జగన్నాధపురం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మద్దిపాటి .వెంకట రాజు మాట్లాడుతూ గోపాల పురం నియోజకవర్గం ల ఆరు నెలల కాలంలో సీఎం రిలీఫ్ట్ ఫండ్, రూ కోటి 71, లక్షల79 వేల917 రూపాయలు సీఎం సహాయనిది చెక్కులను అందించినట్లు తెలిపారు. మండలంలోనిచిట్యాల గ్రామంలో గద్దె జయలక్ష్మిరూ .1,47,500, జగన్నాధపురం లో పసుమర్తి గంగాధర్, రూ.1,28,9990, వెంకటాయపాలెంలో వీరమల్ల రత్నాజీ, రూ.681560, గోపాలపురం పెద్దగూడెంలో, సాలి రాజేష్, రూ.186200, గుంజే బాలాజీ, రూ 85270, గోపవరం గ్రామంలో, మల్లిపూడి భాస్కరరావు, రూ 26093, వేళ్ళ చింతలగూడెంగ్రామంలో గద్దె గోవిందరావు, రూ81000, దొండపూడి గ్రామంలో వీర వెంకట సత్య వరప్రసాద్, 70500, చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీద అందజేశారు. అనంతరం వృద్ధులకు చీరలో దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు కొర్లపాటి రాము, కాట్రగడ్డ సురేష్, పసుమర్తి గంగాధర్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వాడపల్లి ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలకు

# నూతన పార్కింగ్

**వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు**

**ఆలయ డిప్యూటీ కమిషనర్ చక్రధర్**



**ఆత్రేయపురం డిశంబర్ 20సూర్య న్యూస్ :** కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవముగా పిలవబడి వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తుల వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి నూతన పార్కింగ్ ఏర్పాటు చేయడానికి సంబంధిత అధికారులతో చర్చించడం జరిగిందని, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు అన్నారు. ఆయన శుక్రవారం పరిశీలించి సంబంధింత పనులపై అధికారులతో చర్చించమన్నారు. ఈ పరిశ్రమంలో సూపర్డెంట్ రాంబాబు, ఉన్నారు

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధం

**2,5000 ఆర్థిక సాయం అందచేసిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మాలంపాటి**

**మిర్యాలగూడటౌన్ డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలో గల గాంధీనగర్ లో శుక్రవారం విద్యుత్ షాక్ సర్క్యూట్ తో దాసరి స్వప్న భర్త సతీష్




దంపతులకు చెందిన పూరి గుడిసె పూర్తిగా దగ్ధం కావ డంతో అందులో ఉన్న సామాన్లు పూర్తిగా కాలిపో వడం జరిగింది. ఈ సంఘ టనపై విచారణ వ్యక్తం చేస్తూ వెంటనే స్పందించి బాధితులకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మాలంపాటి మానవతా దృక్పథంతో వారి స్వంత నిధులతో 25,000 /-రూపాయలను ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ ఆర్థిక సాయం పై స్పందించిన బాధితులు సబ్ కలెక్టర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. వీరితో పాటుగా అదే ప్రాంతంలోని కాలనీ వాసులు సబ్ కలెక్టర్ చేసిన ఆర్థిక సహాయానికి అభినందనలు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరికి మంచినీరు అందేలా చూడాలి

**మంచినీటి సమస్యలపై ఆర్ డబ్ల్యు ఎస్ జేఈకి వివరించిన కూటమి నాయకులు**

**ఆత్రేయపురం డిశంబర్ 20సూర్య న్యూస్ :** ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచి నీటి కుళాయిల పనులను శుక్రవారం ఆర్‌డబ్ల్యుఎస్ జెఈ వై శ్రీధర్ పరిశీలించారు. ర్యాలీ గ్రామంలో ఆయన పరిశీలించి కూటమి నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎక్కడెక్కడ కులాయి పైపులను వెయ్యాలి, వాటర్ ట్యాంకుల ద్వారా ఏ విధంగా సప్లై చేయాలి అనే విధానాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు మెర్ల నాగేశ్వరరావు, జనసేన పార్టీ గ్రామ నాయకులు బందెల గురయ్యా, పెదం వెంకన్న, పాలింగి రవిచంద్ర, మద్దూరి రామకృష్ణ, నాగేశ్వరరావు, ప్రసాద్ రాజు, పాల్గొని గ్రామంలో అందుతున్న మంచినీటి గురించి






ఆయనకు వివరించారు. కొన్ని ఏరియాలో మంచినీరు ప్రజలకు అందట్లేదని, కొన్నిచోట్ల నీళ్లు వస్తే వాడుకోలేని పరిస్థితి నెలకొందని మురికి నీరు వస్తుందన్నారు. అటువంటి చోట కూడా వాటర్ పైపులను పరిశీలించి కొత్త పైపులను వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అసిస్టెంట్ జగదీష్, కుటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖైదీలు సత్ప్రవర్తన తో మెలగాలి

**న్యాయమూర్తి రాజ్యలక్ష్మి**

**హిందూపురం డిసెంబర్ 20సూర్య న్యూస్** జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి సూచించారు. శుక్రవారం




స్థానిక ఉప కారాగారాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలతో ఆహారం, పరిసరాల శుభ్రత, ఏ ఏ కేసుల్లో నిందితులుగా ఉన్నారు, ఎప్పటి నుండి జైలులో ఉంటున్నారు అన్న వివరాలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తప్పులు చేసి జైలూకు రావడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులకు గురి కావడంతో పాటు కుటుంబ మర్యాద కూడా దెబ్బతింటుందన్నారు. జైలుకు రావడం వల్ల వ్యక్తిగత ప్రతిష్ట కూడా దెబ్బతింటుందని, కనీసం జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత అయినా మంచి ప్రవర్తనతో ప్రశాంత జీవనం సాగించాలన్నారు. న్యాయవాదులు ఏర్పాటు చేసుకోలేని నిందితులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే ఉచిత న్యాయ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సబ్ జైలుకు సరఫరా అవుతున్న ఆహార ధాన్యాల నాణ్యతను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగార అధికారి హనుమన్న, న్యాయవాదులు సంతోషి కుమారి, కళావతి, ఈశ్వరప్ప, లోక్ అదాలత్ సిబ్బంది శారద, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం అడ్వాన్స్

# పుట్టినరోజు వేడుకలు

**సోమందేపల్లి డిసెంబర్ 20 సూర్య న్యూస్** మాజీ మంత్రి,వైసీపి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్,ఆద్వర్యంలో పెనుకొండ నియోజకవర్గం లో ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి





ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జనసంద్రం నడుమ, జగనన్న చిత్రపటానికి పాల అభిషేకం చేసి కేక్ కట్ చేసి జగనన్నకు అడ్వాన్స్ హ్యాపిభర్తడే మాజీ మంత్రి పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ ఉషాశ్రీ చరణ్ సమక్షంలో, శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలోని వైస్సార్ కూడలీలో పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఘనంగా మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన జననేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి,జన్మదిన వేడుకలను ముందస్తుగా ,శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు %డ% పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త కే.వి.ఉషాశ్రీచరణ్,అధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తూ జననేత జగనన్నకు పెనుకొండ సత్యసాయి జిల్లా తరుపున అడ్వాన్స్ హ్యాపిభర్తడే జగనన్న అంటూ జగనన్న చిత్రపటానికి పాల అభిషేకం చేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ %డ% వాల్మీకి సంఘం అధ్యక్షులు పొగాకు రామచంద్ర, జడ్పిటిసి డిసి అశోక్, సోమందేపల్లె మండల కన్వీనర్ గజేంద్ర, పుప్పం సుధాకర్ రెడ్డి, గోరంట్ల మండల కన్వీనర్, రొద్దం మండల కన్వీనర్, పరిగి మండల కన్వీనర్, పెనుకొండ మండల కన్వీనర్, పెనుకొండ నియోజకవర్గం లోని కొంతమంది ప్రజా ప్రతినిధులు, పెనుకొండ నియోజకవర్గంలోని కొంతమంది వైసీపీ నాయకులు రమాకాంత్ రెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్చార్జులు, మైనార్టీ నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన చాందినిని

# అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట డిశంబర్ 20సూర్య న్యూస్ :** కిక్ బాక్సింగ్ పోటీలో గోల్డ్ మెడల్ ను సాధించిన చాందినిని ఎమ్మెల్యే బండారు శుక్రవారం అభినందించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి,నేషనల్ పోటీలకు ఎంపికైన చిర్రా చాందినిని వాడపాలెం కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించి మరిన్ని విజయాలు సాధించాలన్నారు .ఈ కార్యక్రమంలో బొక్క ప్రసాద్,చిర్రా నాగరాజు, కముజు శ్రీను, క్రప నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరులో నేడు వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**: ఎమ్మెల్యే విరుపాక్షి**



**హొళగుంద డిసెంబర్ 20 సూర్య న్యూస్:-** వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆలూరు నియోజక వర్గకేంద్రం ఆర్&బి గెస్ట్ హౌస్ ప్రాంగ ణంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే విరుపాక్షి శుక్రవారం తెలిపారు. అన్ని మండలాల పార్టీ కన్వీనర్లు,ఎంపీపీలు, జెడ్పీటీసీలు ,ఎంపీటీసీలు, సర్పంచ్లు, పార్టీ నేతలు, కార్య కర్తలు, అన్ని అనుబంధ సంఘాల కన్వీనర్లు తప్పక హాజరై వేడుకలు విజయవంతం చేయాలని కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను...

# తనిఖీ చేసిన జిల్లా అధికారి

**హిందూపురం డిసెంబర్ 20సూర్య న్యూస్ :** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శ్రీ సత్యసాయి జిల్లా ఇమ్యూనైసేషన్ అధికారి డాక్టర్ నాగేంద్ర



నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు. అన్నీ రికార్డ్ లను పరిశీలించి , అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ గూర్చి వివరాలు తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసినారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్, ఫార్మసీ, ప్రసవ గదులను పరిశీలించారు. అక్కడున్న పేషంట్స్‌కు అందుతున్న వైద్య సేవల గూర్చి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో MPHEO సుబ్రమణ్యం,సూపర్వైజర్,మరియు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా సాగుతున్న హెన్నూరు క్యాంప్...

# ప్రధాన రహదారి నిర్మాణ పనులు

**హొళగుంద డిసెంబర్ 20 సూర్య న్యూస్:** మండలంలోని గ్రామీణ ప్రాంతాల రహదారులకు ఎన్నాళ్ళనుండో ఇప్పటికీ మోక్షం వచ్చిందని ఆ మోక్షంలో భాగంగానే గ్రామీణ ప్రాంతాల ప్రధాన రహదారులకు మరమ్మత్తు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాగానే గ్రామాలకు తారు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, పనులు ప్రారంభిం చడంతో గ్రామీణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని హెన్నూరు క్యాంప్ గ్రామానికి సరైన రోడ్డు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొనేవారు. ఈ గ్రామానికి వెళ్లాలంటే ఎల్లెల్సి కాలువ గట్టు మీదుగా దిగువన ఉన్న మట్టి రోడ్డు గుండా వెళ్లాల్సి ఉండేది. ఈ చుట్టూ రోడ్డు గుంతల మయంగా మారి ప్రయాణానికి సరకయాతనగా ఉండేది. వర్షాకాలంలో అయితే ఈ మట్టిరోడ్డులోని గుంతల్లో నీరు నిలబడి కనీసం మోటార్ బైకులతో కూడా ప్రయాణించడానికి వీలు లేకుండా పోయేది.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ రోడ్డు నిర్మాణాలు చేపట్టక కనీసం రోడ్లకు మరమ్మత్తులు కూడా చేయలేదు. దీంతో ఆ గ్రామ ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారం





చేపట్టగానే గ్రామీణ రోడ్ల నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో అధికారంలోకి రాగానే 5 కిలోమీటర్ల ఈ రోడ్డుకు 4.5 కోట్ల పిఆర్ నిధులు మంజూరు చేసి, రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభించారు. మరోపక్షం రోజుల్లో తారు వేయనున్నారు. రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా గ్రామాలకు తారురోడ్డుని చేపట్టడంతో వాహనదారులు, గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కళ్ళముందే రోడ్డు నిర్మాణం పనులు శరవేగంగా సాగు తుండడంతో మరోపక్షం రోజుల్లో తమ ప్రయాణ కష్టాలు తీరుతాయని గ్రామస్తులు అశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్థులు అలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్, తెదేపా సీనియర్ నాయకులు మిక్కిలినేని వెంకట శివప్రసాద్, కొడాలి వేణు బాబు, మిక్కిలినేని రమేష్, మిక్కిలినేని శ్రీనివాసులు, అయ్యప్ప,కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపారు.

## జీసస్ ప్రబోధించిన ప్రేమ, దయ, కరుణ
# అందరూ అలవర్చుకోవాలి

నిర్మలా కళాశాల సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్









**మంగళగిరి డిసెంబర్ 20 సూర్య న్యూస్** ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, దయ, కరుణ అందరూ అలవర్చుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి సమీపం ఆత్మకూరులోని నిర్మల ఫార్మశీ కళాశాలలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి రాకను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు. అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలి. ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది. సిస్టర్స్ నన్ను కలిసినప్పుడు నాకు చిన్నప్పటి పాఠశాల రోజులు గుర్తుకువచ్చాయి. అప్పుడు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేవారు. క్రిస్మస్ అంటే ప్రేమ, దయ, కరుణ. మనమేంటో ఇతరులకు తెలియజెప్పడం. ప్రతిఒక్కరి పట్ల ప్రేమ, శాంతిని కలిగి ఉండాలని జీసస్ బోధించారు. 2019 నుంచి మంగళగిరిలో నా ప్రయాణాన్ని ప్రారంభించాను. అప్పటి ఎన్నికల్లో ఓటమి చెందాను. ఓటమి నుంచే పాఠాలు నేర్చుకున్నాను. ఎన్ని ఓటములు ఎదురైనా మనోధైర్యాన్ని కోల్పోకూడదు. వైఫల్యం విజయానికి సోపానం. అందుకు నేనే ఉదాహరణ. దేవుడు మనకు అనేక పరీక్షలు పెడతాడు. వాటన్నింటిని కృషి, పట్టుదల, కఠోర శ్రమతో అధిగమించాలి. దేవుడు ప్రతిఒక్కరికి శక్తినిస్తాడు. మన గురించి కాకుండా సమాజం గురించి కూడా ఆలోచించాలి. దేశానికి నువ్వేమి చేశావని గుర్తుంచుకోవాలి. వందేళ్ల స్వతంత్ర భారత్ దిశగా పయనిస్తున్న సమయంలో 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. ఇందుకు యువత తమవంతు బాధ్యత వహించాలి. మా కుటుంబంలో కూడా క్రిస్మస్ తో పాటు అన్ని పండుగలను జరుపుకుంటాం. ప్రతిఒక్కరు ఇతరుల పట్ల సహనంతో వ్యవహరించి మన సంప్రదాయాలను ముందుకుతీసుకెళ్లాలన్నారు. నిర్మల ఫార్మశీ కళాశాలలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకులు ఆద్యంతం ఆహ్లాదభరిత వాతావరణంలో కొనసాగాయి. ముందుకు కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు నిర్వాహకులు, విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ప్రార్థనా గీతంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అకడమిక్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ బహుమతులు అందజేశారు. అనంతరం మంత్రి లోకేష్ ను శాలువా, మెమెంటోతో కళాశాల నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్, ఆంధ్ర లయోల కాలేజీ ఎస్ జె ఫౌండర్, డైరెక్టర్ బాల బొల్లినేని, రివరెండ్ సిస్టర్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ యు.షౌరీలు, రివరెండ్ సిస్టర్, కళాశాల కరస్పాండెంట్ జి. నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాముల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి-ప్రాణాలను కాపాడండి

:ఎస్పీ కంచి శ్రీనివాసరావు

**పల్నాడు డిసెంబర్ 20సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నరసరావు పేట డీఎస్పీ నాగేశ్వర రావు పర్యవేక్షణలో నరసరావు పేట లోనీ నరసరావుపేట ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి రైల్వే స్టేషన్ మీదుగా పోలీసు ప్రధాన కార్యాలయం వరకు హెల్మెట్ డ్రైవ్ నిర్వహించిన నరసరావు పేట సబ్ డివిజన్ పోలీసులు.ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా నడిపే వారి మీద చర్యలు తీసుకుంటామని, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి మీద, సీట్ బెల్ట్ పెట్టుకోని వారి మీద, మైనర్లు వాహనాలు నడిపే వారి మీద చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న వాటిలో మరియు ప్రమాదాల వల్ల మరణించే వారిలో ఎక్కువగా తలకు గాయాలు అయి చనిపోవడం జరుగుతుంది. దానిని నివారించాలి అంటే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు . హెల్మెట్ ధరించడం వలన చిన్నచిన్న ఇబ్బందులు చూపి పక్కన పెట్టడం అనేది సరైన కారణం కాదని, ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ప్రాణాలను కాపాడటంలో హెల్మెట్ పాత్ర ఎంత ముఖ్యమైనదో తెలుసుకొని ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన తలకు ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని నరసరావుపేట డిఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు.




**హెల్మెట్ ధరించడం వలన ఉపయోగం:-** హెల్మెట్ ధరించడం వలన మీ మెదడుకు తీవ్రమైన గాయం మరియు మరణం తగ్గుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఎందుకంటే పడిపోయినప్పుడు లేదా ఢీకొన్నప్పుడు, మీ తల మరియు మెదడు కంటే ఎక్కువ ప్రభావం హెల్మెట్ ద్వారా గ్రహించబడుతుంది.అదే విధంగా మీ తల, ముఖం మరియు మెదడును గాయం నుండి రక్షించి,మిమ్మల్ని బలమైన గాయాల బారి నుండి రక్షిస్తుంది.హెల్మెట్ ధరించడం వలన ప్రమాదకరమైనసూర్యకిరణాలు(అతినీలలోహిత కిరణాలు) నేరుగా మీ కళ్ళలో పడకుండా చేసి మీ కంటి చూపును ప్రభావితం కాకుండా చేస్తుంది. హెల్మెట్ విజర్ సూర్యుని నుండి మీ ముఖానికి నీడనిస్తుంది మరియు వర్షం లేదా మంచు మీ కళ్ళలోకి రాకుండా చేస్తుంది.ఈ ర్యాలీ కార్యక్రమంలో నందు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు తో పాటు, అడ్మిన్ ఎస్పీ జె.వి సంతోష్, నరసరావు పేట డీఎస్పీ నాగేశ్వరరావు,నరసరావు పేట ట్రాఫిక్ సి.ఐ లోకనాథం మరియు నరసరావుపేట సబ్ డివిజన్ పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ఆర్.డి.ఓ ఆనంద్ కుమార్ వెల్లడి

**చిలమత్తూర్ (రూరల్) డిసెంబర్ 20 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమిప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సుకు శుక్రవారం చిలమత్తూరు మండలం వీరాపురం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు పెనుగొండ ఆర్ డి ఓ ఆనంద్ కుమార్ విచ్చేసి ప్రజల సమస్యలు తెలుసుకొన్నారు. రెవెన్యూకు సంభందించిన స మస్యలు కొన్నింటిని అక్కడికక్కడే పరిస్కరిస్తూ ఈ సదస్సులో ఏమేమి సమస్యలు పరిస్కారం అవుతాయో ప్రజలను ఉద్దేశించి ఆర్ డి ఓ మాట్లాడారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన తమ భూముల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఒక వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజలు ఏ సమస్యలైనను రెవెన్యూ సదస్సులలో అర్జీల రూపంలో నివేదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మాజీ సర్పంచ్ చెన్నమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు







**పెనుకొండ/సోమందేపల్లి డిసెంబర్ 20 సూర్య న్యూస్** వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా వైఎస్సార్ విగ్రహంతో పాటు వైఎస్ జగన్ చిత్రపటానికి క్రేన్ ద్వారా పాలాభిషేకం చేశారు. ఐదు మండలాల నుంచి భారీ ఎత్తున పార్టీ శ్రేణులు తరలి వచ్చారు. పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ అభిమానులు కేరింతలు కొడుతు నృత్యాలు చేశారు. వైఎస్సార్ సర్కిల్ నుంచి సాయిబాబా ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో వాల్మీకి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పొగాకు రామచంద్ర, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ లు గజేంద్ర, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు, నరసింహ, తిమ్మయ్య, నరసింహ మూర్తి, వీర నారాయణ రెడ్డి,మేదర శంకర, జెడ్పీటీసీ అశోక్, ముఖ్య నాయకులు చరణ్ రెడ్డి, ఫకృద్దీన్, రమాకాంత్ రెడ్డి, కంబాలప్ప, శివారెడ్డి,సర్పంచ్ లు అంజి నాయక్, జీలాన్, కిష్టప్ప, సింగిల్ విండో చైర్మన్ లు ఆదినారాయణ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలతో మానవాళికి మేలు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**పెనుకొండ డిసెంబర్ 20 సూర్య న్యూస్ :** క్రీస్తు బోధనలు ఆచరణీయమని, దయామయుడు అయిన ఏసు మానవాళి కోసం రక్తం చిందించారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తును కీర్తిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, శత్రువులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని బోధించిన క్రీస్తు శాంతిదూత అని కొనియాడారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమే సంబం ధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగని, ప్రేమ..శాంతితో జీవిస్తూ ఆ ప్రేమమూర్తి మార్గంలో పయనిద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, టీడీపీ నాయకులు ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.






# ఏకగ్రీవంగా ఎన్నికైన పీసా కమిటీ

ఉపా అధ్యక్షుడు తెల్లం చెల్లన్న దొర (శేఖర్)

కార్యదర్శి కొమరం శివ ప్రసాద్

**తూర్పుగోదావరి/ దేవీ పట్నం డిశంబర్ 20 సూర్య న్యూస్:** ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ దేవీ పట్నం ఎన్నికల అధికారి ఎం.ఈ.ఓ శీర్షం బాలు దొర,దేవారం గ్రామ పంచాయితీ సర్పంచ్ తుర్రం రమా దేవీ,శరభ వరం,దేవారం పంచాయితీ సెక్రటరీ లోవ బాబు అధ్యక్షన పీసా గ్రామ సభ ఎన్నికలు నిర్వహించటం జరిగింది.దేవారం గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా పీసా గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడుగా తెల్లం చెల్లన్న దొర (శేఖర్) కార్యదర్శిగా కొమరం శివ ప్రసాద్ దొర ను ఎన్నుకోవటం జరిగిందన్నారు.ఈ పీసా గ్రామ సభ ఎన్నికలకు ఓటు హక్కు కల్గిన స్త్రీలు, పురుషులు 269 మంది పాల్గొన్నరన్నారు. ఈ కార్యక్రమంలో శరభ వరం,దేవారం,ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కళ్యాణ్,డిజిటల్ అసిస్టెంట్ గణేష్,మహిళ పోలీసు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## అన్నీ దానముల కంటే...
# అన్న దానము గొప్పది

**హిందూపురం డిసెంబర్ 20సూర్య న్యూస్ :** అన్ని దానలకన్నా అన్నదానం మిన్న అంటూ లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్ పేర్కొన్నారు.నా తల్లి ఆశీస్సులతో గర్భిణీ లకు అన్నదానం చేసి ఎంతో మంది ఆకలి తీర్చండం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని లేపాక్షి ఆలయ చైర్మన్ లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శుక్రవారం రోజు జరిగే ఆరోగ్య పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు శ్రీమతి కీ,, శే,, రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం శ్రీ రమానందన్ ఈ రోజు దాదాపు 75 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం శ్రీకారం చుట్టారు.ప్రతి వారం వారం లాగ యథా విధిగా అన్నదానం నిర్వహించారు . కరణం రమానందన్ వారి తల్లి పేరు మీద మాతృమూర్తులకు(గర్భిణి లకు )భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్రమండలిసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## క్రీస్తు బోధనలు సర్వ మానవాళినీ సన్మార్గంలో నడిపించేందుకు
# దోహద పడతాయి- ప్రత్తిపాటి పుల్లారావు

**నరసరావుపేట డిసెంబర్ 20సూర్య న్యూస్** పట్టణంలోని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న సెమీ క్రిస్మస్ వేడుకలకు మాజీ మంత్రి వర్యులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మరియు ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, భాష్యం ప్రవీణ్, ఏపీ వ్యవసాయ మిషన్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఇతర నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, క్రీస్తు బోధనలను అందరూ పాటిస్తే, సమాజం మంచి మార్గంలో నడిచేందుకు ఆ బోధనలు దోహద పడతాయని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుపుకునే పండుగలలో, అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని, క్రైస్తవ సోదరుల కోసం పార్టీ కార్యాలయంలో ఇంత పెద్ద ఎత్తున పండగ జరపడం పట్ల ప్రత్తిపాటి పుల్లారావు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.







# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల టౌన్ డిసెంబర్ 20 సూర్య న్యూస్** గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే డెలివరీ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పనితీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ చిన్నచిన్న కారణాలతో గర్భిణీ స్త్రీలను వెనక్కి పంపకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పిహెచ్సి, సిహెచ్సి లలో వైద్య సేవలు మెరుగుపడాలని కలెక్టర్ ఆదేశించారు. ఓపి సంఖ్య పెరగడంతో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. మాతృ శిశు మరణాలు సున్నా స్థాయికి చేరుకునేలా వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలలో పౌష్టికాహారాన్ని పెంచడంతోపాటు రక్తహీనతను అధిగమించేందుకు స్త్రీ శిశు సంక్షేమ అధికారులను సమన్వయ పరచుకుని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో ఎన్టీఆర్ వైద్య సేవలు మెరుగుపడేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గుండె సంబంధిత చికిత్సలు, ఇంజక్షన్లు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాలం చెల్లిన మందులు, ఇతర వృధా పరికరాలను టెండర్లు పిలిచి వేలం వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటరమణ, డిసీహెచ్ఎస్ ఝూప్రూళ్ల, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిడెంట్ తదితరులు పాల్గొన్నారు.



